

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ రాగానే బెల్ట్ షాప్‌లు బంద్ చేస్తాం

- ముంపు ప్రాంతాల్లో కరకట్టలు నిర్మాణం
- మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పల్లెల్లో బెల్టుషాపులు రద్దుచేసి, ముంపు ప్రాంతాల్లో పొలాలు కోతకు గురికాకుండా కరకట్టలు నిర్మాణం చేస్తామని తెలంగాణ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మంథని మండ లంలోని బిట్టుపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల, రచ్చపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడారు బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చేసింది శూన్యమ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియాలను కేసీఆర్ ప్రోత్సహిస్తూ దోచుకున్నారని ఆరో పించారు. రైతుల భూములు కోతకు గురైతే ప ట్టించుకోలేదని, ఇసుక రవాణాలో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని విమర్శించారు. పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,సన్నబియ్యం ఇస్తామ న్నారు. చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్ధానాలను అమలు చేయలేదని, తరుగు పేరిట రైతులను మోసం చేశారని అన్నారు. తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తా కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉందని, రైతులకు

మిగతా 2లో...

భూమిని సాగు చేసుకునే

ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తాం

- ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం
- సీతక్క ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ- ములుగు

భూమిని సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని, గిరిజన, గిరిజనేతరులు అనే బేధం నాకు లేదని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మల్లంపల్లి మండల అబ్బాపూర్, శ్రీరాములపల్లి, కుమ్మరిపల్లి, బాణాలపల్లి, మల్లంపల్లి, మహ్మద్ గౌస్ పల్లి గ్రామాల్లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ధనసరి సీతక్క విచ్చేసి సాగు చేసుకుంటున్న అన్ని వర్గాల



ప్రజలకు పట్టాలు అందిస్తామని, రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15000 రూపాయలు, రైతు కూలీలకు 12000 రూపాయలు అందిస్తాం అఅన్నారు. రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం తెచ్చి అందరికీ పట్టాలు అందించారని, భారాస పార్టీ మాత్రం అటవీ అధికారులను ఉసిగొల్పి మన భూములను లాక్కునే ప్రయత్నం చేశారని పోడు భూముల తరుపున

మిగతా 2లో...

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం.. అభివృద్ధి

- అభివద్ధి చేసే నాయకులకే ప్రజలు పట్టం కడతారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

నవతెలంగాణ -ములుగు

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం.. అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి చేసే నాయకులకే ములుగు నియోజకవర్గం ప్రజలు పట్టం కడతారనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి అన్నారు. వెంకటాపుర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే కు పిచ్చిలేసినట్టుందని, ఊరు ఊరు తిరుగుతూ బీఅర్ఎస్ నాయకుల పట్ల అసభ్యంగా మాట్లాడుతుందని ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే వుందన్నారు. గతంలో 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మన రాష్టానికి, నియోజక వర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు.స్వరాష్ట్రంలో కేసీఆర్ రైతు బంధు రైతు, భీమా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రజలను ఆదుకున్నాడన్నారు. 20ఏళ్ల అనుభవం ఉంది.. రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా ధనసారి అనసూయ ములుగు నియోజక వర్గానికి చేయాల్సిన పని గురించి కేసీఆర్‌కు వినతి పత్రం ఇచ్చిందా అని అన్నారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని, గిరిజనులకు పోడు పట్టాలు



ఇచ్చిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. మన ప్రాంత ప్రజల దగ్గర పోడు భూములను లాక్కొని చెట్లు పెట్టినప్పుడు నువ్వు ఎమ్మెల్యే వే కదా ఏమి చేసినవ్ అని అన్నారు. ఇచ్చిన మాటకోసం సచ్చే దాక పనిచేసే తత్వం తనదని, ఆశీర్వదించండని, గ్రామాలకు కావాల్సిన అభివృద్ధి పనులు అన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. కొత్తగా కెసిఆర్ ప్రవేశ పెట్టబోయే పథకాలతో తెల్ల రేషన్ కార్డు వున్నా ప్రతి ఒక్కరికి భీమా వస్తదని, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వస్తాయని అన్నారు. మీడియా మిత్రులకు భీమా ఇచ్చే ఆలోచనలో కెసిఆర్ వున్నారని అన్నారు. నవంబర్ 30న నిండు మనసుతో తనను ఆశీర్వదించి ముచ్చటగా

మిగతా 2లో...

నేడు ఏటూర్‌నాగారానికి కేటీఆర్ రాక



- హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన ఏఎస్‌పి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ నేడు(సోమవారం) ఏటూరునాగారం వస్తుండడంతో హెలీక్యాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు మండల కేంద్రంలోని కొమురంభీం మినీ స్టేడియంలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేయడానికి ఏఎస్పీ సంకీర్త్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి పరిశీలించారు. కొమురం భీం స్టేడియంలో హెలిప్యాడ్ కోసం వేగంగా పనులు చేపట్టారు. గ్రౌండ్ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు, తుప్పలు, ల్యాండ్ లెవలింగ్ పనులను చేపట్టారు. ఏఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందన్నారు. పార్టీ నాయకులు సహకరించాలన్నారు. కేటీఆర్ పర్యటన విషయంలో కోఆర్డినేషన్ ఉండాలన్నారు. ఆయన వెంట సీఐ రాజు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేద్దాం

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు మున్సిపాలిటీ ఐటీ శాఖల మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు రోడ్ షో ను అభిమానులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహా రావు తెలిపారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో సమావేశం అయ్యారు. అనంతరం లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 24న నిర్వహించబడిన కేసీఆర్ సభ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే

మిగతా 2లో...

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలే..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ కరెంటు కష్టాలు మొదలవుతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం కొంపల్లి, గూడాడుపల్లి, గొర్లవీడు గ్రామాలలో రమణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర రమణా రెడ్డికి మద్దతుగా రాష్ట్ర వికాలంగుల సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇస్తే 11 పైసలు రైతులకు ఇవ్వలేద, అదే కేసీఆర్ ని చూస్తే ఇప్పటికే 11 సార్లు రైతు బంధు డబ్బులు ఇచ్చిన ఘనత మన కేసీఆర్ కె దక్కిందన్నారు. మనకు రైతుబంధు వద్దన్నా కాంగ్రెస్ నాయకులకు మళ్లీ ఓట్లు వేసి మోసపోరాదని అన్నారు. యాసంగి రైతు బంధు ఇవ్వొద్దని కాంగ్రెసోళ్లు కాళ్లలో కట్టె పెట్టాలని చూసింద్రు, వాళ్లకు కళ్లు నెత్తికె క్కినయి. కానీ న్యాయం

మిగతా 2లో...

28న సీఎం ప్రజా ఆశీర్వాద సభ : దాస్యం

నవతెలంగాణ - హన్మకొండ

ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లోని కేఎంసీ ప్రాంగణంలో వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన ప్రజా ఆశీర్వాద సభ ఈనెల 28న కేఎంసీ ప్రాంగణంలో ఉందని, చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అన్నారు.లక్షమంది గులాబీ శ్రేణులతో పాటు అనేక సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు కూడా కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. 93 లక్షలకు పైచిలుకు తెల్ల రేషన్ కార్డులున్నవారికి సన్న బియ్యం, అనాథ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకునే విధంగా కొన్ని కార్యక్రమాలను రూపొందించిందని అన్నారు. ఇప్పటికే తమ గెలుపు ఖాయం అయిందని ధీమా వ్యక్తం చేశారు. మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలవబోతున్నారని అన్నారు. అనంతరం ప్రజా ఆశీర్వాద సభను ఏర్పాటు చేసిన ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు



ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, నాయకులు కోరబోయిన సాంబయ్య, జనార్ధన్ పటేల్, రోహిత్ సింగ్ ఠాగూర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

c m y k

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం నవంబర్ 27, 2023 www.navatelangana.com

ఫెసిలిటేషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ- ములుగు



పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగిస్తున్న ఉద్యోగులు పోల్గొనే ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లను ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఉద్యోగుల సౌకర్యార్థం సోమ, మంగళవారం 2 రోజులు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి ఎస్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తాం



నేను అసెంబ్లీలో కూడా నా గళం వినిపించాను అని అన్నారు. పోడు భూముల రైతులందరికీ పట్టాలు అందించేలా కషి చేస్తానని, నేను ఎవరి భూములు గుంజుకున్న చరిత్ర లేదని, అందరి భూముల్ని నేను కాపాడుతా అని అన్నారు. అర్హులైన అందరికీ పట్టా బుక్కులు అందించే బాధ్యత నాది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లస్థలాలు అందించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. పోడు భూము లకు కూడా పట్టాలు అందిస్తామని అన్నారు. కేసీఆర్ ధరణి పోర్టల్ తీసు కువచ్చి ప్రభుత్వ భూముల్ని దోచుకున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లతో దేశంలోనే అత్యు త్తమ ప్రాజెక్ట్ కట్టినమని గొప్పలు చెప్పుకున్న కేసిఆర్ నాణ్యత ప్రమా ణాలు లోపించి మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్ట్ బీటలు వారడం అవినీతికి ప్రతీక అన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి మన తలాపున ఉన్న గోదావరి నీళ్లను తరలించడానికి కట్టిన ప్రాజెక్ట్ కూడా నాణ్యతతో కటలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ కల్వకుంట్ల కుటుంబం దోచుకుని మనల్ని మోసం చేసిందని అన్నారు. ఇకనైనా మోస పూరిత వాగ్దానాలు చేసే నాయకుల్ని నమ్మవద్దని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర కలను తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలతోపాటు ఇతర హామీలు నెరవేరుస్తామని అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కావట్లేదని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు పంచడం దారుణమని అన్నారు. నియంత పాలనను అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. గృహలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు, మైనారిటీబంధు లబ్ధిదారుల ఎంపికలో బీఆర్ఎస్ వారి కార్యకర్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను, పార్టీ పథకాలుగా మార్చి పేదల అభివృద్ధికి అడ్డుపడ్డారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాగానే బెల్ట్ షాప్‌లు బంద్ చేస్తాం

ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందనీ అన్నారు. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్ బాబు అన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ చేస్తాం ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తాం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు. ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ. 2020 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు %క్ష్మఏక్ష్మ% ఫుల్ ప్యాకేజీ.కాంగ్రెస్ రాగానే పార్టీ కార్యకర్త తో అవార్డ్ పాస్ చేపిస్తమని శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం.. అభివృద్ధి

మూడవ సారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరుకుం టున్న అని అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా జవహర్ నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు.ప్రతి యొక్కరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల ఇంచార్జ్ సాంబారి సమ్మరావు, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలే..

గెలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధుపై మోసం చేస్తోందని, కేసీఆర్ ఎకరాకు రూ.16వేలు ఇ స్తుంటే కాంగ్రెస్ మాత్రం రైతుకు 15 వేలు ఇస్తానం టోందని, ఈ మెలికను రైతులు జాగ్రత్తగా గమనించా లన్నారు. మన దేశంలో కేసీఆర్ లాగా 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన నాయకుడు దేశంలో ఎక్కడ లేడని అన్నారు.ఇప్పటికే మన ప్రభుత్వం తాగు నీరు వచ్చింది. త్వరలో సాగు నీరు రాబోతోందని వివరించారు.సౌభాగ్య లక్ష్మీ కింద నెలకు రూ.3వేలు, సన్న బియ్యం వస్తాయని, ఆసరా పింఛను రూ.2వేల నుంచి రూ.5 వేలకు పెరుగు తుందని తెలిపారు. కర్ణాటకలో కాం గ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని కర్ణాటక రైతులు సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు చేసే పరిస్థితిని నెలకొన్నాయని పేర్కొన్నారు. రమణారెడ్డిని గెలిపిస్తే రాబోయే రోజుల్లో భూపాలపల్లిలో ఐటీ టవర్ ఏర్పాటుతోపాటు ఇంజినీరింగ్ కళాశాల తేవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు వచ్చి ముచ్చట్లు బాగానే చెబుతారు... కానీ వాళ్ళు చేసింది ఏంటో స్పష్టంగా చెప్పడం లేదని విమర్శించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డిని భారీ మెజారిటీతో ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లపు శోభ రఘుపతి రావు, ఎంపీపీ మండల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, మాజీ గ్రం థాలయ సంస్థ చైర్మన్ నంగావత్ రాజేష్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు మం డల రవీందర్‌రెడ్డి, గొర్ల వేడు ఉప సర్పంచ్ మైనొద్దీన్, గుడాడిపల్లి, సర్పంచ్ లక్ష్మిఐలయ్య, కొంపల్లి సర్పంచ్ కాసగాని కవిత దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళ నిర్వహణకు సహకరిస్తాం : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

కాకతీ యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణ పేశ్వరా లయం కోటగుళ్ళ నిర్వహణకు తమ వంతు సహాయ సహ కారాలు అందజేస్తామని గణపురం ఎస్ఐ మచ్చ సాంబ మూర్తి అన్నారు. ఆదివారం ఎస్ఐ సాంబమూర్తి, సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 27 సోమవారం నిర్వహించే కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి నూనెను అందించిన ఎస్ఐ దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం (గ్రామ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ హాజరై మాట్లాడుతూ నిమ్న జాతి కులాల అభ్యున్నత కోసం నిరంతరం కృషి చేసిన భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. భారత రా జ్యాంగాన్ని 26 జనవరి 1950న అధికారికంగా ప్రభు త్వం ఆమోదం తెలిసిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కుల మతాలకు అతీతంగా రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రజలు చదివి దాని గురించి పూర్తిగా తెలుసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించారన్నారు. విద్య వైద్యం ఉద్యోగాలు ఈ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయడం జరు గుతుందన్నారు. ప్రజా ప్రతినిధుల్లో వార్డు సభ్యులు మొ దలు కొని రాష్ట్రపతి వరకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదివి తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సీనియర నాయకులు కొయ్యల భద్రయ్య. ఆరుమూల ఎల్ల స్వామి. దూడపాక దుర్గయ్య, ముప్పిడి శంకర్, చిలువేరు దయాకర్, అక్కపాక సుమన్, సామర్ల సంపత్, వార్డు నెంబర్ మామిళ్ల మల్లేష్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా పరిశీలించారు.ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మీడియాతో మాట్లాడుతూ.. భూ పాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా సాధారణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7 పోస్టల్ బ్యాలెట్ బూత్‌లు ఇందులో (రెండు బూతులు భూపాలపల్లి నియోజకవ ర్గానికి రెండు బూత్‌లు ఉమ్మడి వరంగల్ జిల్లా నియో జకవర్గాలకు రెండు బూత్‌లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నియోజకవర్గాలకు 1 బూత్ ఇతర నియోజకవర్గాలకు), పోలీస్ సిబ్బంది కోసం ఓల్డ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 1 పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భూపాల పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 656 మంది ,ఇతర నియోజకవర్గంలో నుండి1832మంది మొత్తం 2488 మంది ఫారం 12 సమర్పించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌లను పొందారని అన్నారు. నవంబర్ 26, 27 ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ రానివారు, మిగిలిన వారికి 28, 29 తేదీల్లో కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లు ఇతర నియోజకవర్గాల నుండి ఓట్లు ఇంకా రావాల్సి ఉందని, దీని పై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సరైన విధంగా ఫామ్12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారం దరికీ, నవంబర్ 29 వరకు కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు, డీడబ్ల్యూఓ నాగేశ్వరరావు, సీపీఓ సామ్యూల్, డీఎఫ్ఓ అవినాష్, డీపీఓ ఆశాలత, ఎంపీడీఓలు, ప్రభుత్వ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ఆత్మ లాంటిది : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వం అనేది శరీరం అయితే భారత రాజ్యాంగం ఆత్మ లాంటిది అని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ అవగాహన కార్యక్రమంలో జడ్జి మాట్లాడారు. వ విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండ కుండా పెళ్లిలు చేయడం చట్టరీత్యా నేరం అని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను గురించి అందరూ అవగాహన పెంచుకొని వాటిని అనుసరిస్తూ జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, పోక్సో కోర్ట్ పిపి విష్ణువర్ధన్ రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేష్, న్యాయవాది ఆరెల్లి వెంకట్ గౌడ్, అధ్యాపకులు పాలకుర్తి రవీందర్, విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఏటూర్‌నాగారానికి కేటీఆర్ రాక

అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమన్నట్లుగా తెలిసిం దన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తే ములుగు కూడా ఒక జ్యోతిలా వెలుగుతుందని, పల్లెలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. నాగజ్యోతిని గెలిపిస్తే జిల్లాకు కోట్లల్లో నిధులు కేటాయిస్తామని, గ్రామాలు అన్ని ఇంకా అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. కేటీఆర్‌కు ఎన్ని పనులు ఉన్నప్పటికీ ములుగు జిల్లా ప్రజల కోరిక మేరకు అభిమానుల మేరకు ఏటూరు నాగారం రావడానికి ఒప్పుకున్నారన్నారు. జిల్లా కేంద్రంలో కేసీఆర్ సభ, నేడు రెవిన్యూ డివిజన్ అయిన ఏటూరునాగారంలో కేటీఆర్ సభతో ప్రజల్లో అభిమానుల్లో ఇంక నూతన ఉత్సాహం పెరుగు తుం దన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఐటీడీఏ నుండి బస్టాండ్ వరకు రోడ్‌షో ఉంటుందని తెలిపారు. ఏటూ రునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలాల నుండి ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, బుచ్చయ్య, కాకులమర్రి చిట్టి బాబు, భాస్కర్, ఖాజా పాషా, కూనూరు మహేష్ సర్వార్ పాషా వలీ బాబు, ఎంపీటీసీ కోట నరసింహులు, కుమ్మరిచంద్రబాబు సప్పిడి రామనరసయ్య, ముంజ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామ శివారులో ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చిట్యాల మండలం అందుకు తండా గ్రామానికి చెందిన అజ్మీర జయపాల్ అను వ్యక్తి వద్ద 5 లీటర్ల గుడుంబా దొరకగా గుడుంబాను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా అమ్ముకున్నా, తయారుచేపట్టినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

పొమ్మన లేక పొగ పెడుతున్నట్లుగా ఉంది మండల బాసుల తీరు..

బీఆర్ఎస్‌ను వీడిన కిశోర్ రెడ్డి..

నవతెలంగాణ-గీసుకొండ

సమన్వయ లోపంతో పాత టిడిపి క్యాడర్ కొత్తగా బీఆర్ఎస్‌లో చేరిన నాయ కులలో విభేదాలు రేపుతూ అభ్యర్థి ఓటమికి పరోక్షంగా కారకుల వుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని నాలుగు గ్రామాలలో మంచి పట్టున్న నాయకుడిని పార్టీ నుండి పోయే విధంగా, ఆయన ఉంటే మా మనుగడకు ఎక్కడ ఇబ్బంది కలుగుతుందని గ్రామ గ్రామాన తమ పాత బీఆర్ఎస్ క్యాడర్ తో మాట్లాడుతూ వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం



లేదని కొందరు మండల బాసులు వారి గ్రామస్థాయి నాయకులకు వివరించడంతో వర్గభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. దీంతో మనస్థాపం చెందిన బలమైన నాయకులు రాత్రికి రాత్రే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి మారుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మండలంలో బీఆర్ఎస్ గ్రాఫ్ తగ్గే అవకాశం ఉందని బీఆర్ఎస్ నాయకులు అనుకోవడం ఆలోచించాల్సిన విషయంగా కనిపిస్తుంది.



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-ఐనవోలు

మండలం కేంద్రంలో ఐనవోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీని వీడి 5వ వార్డ్ మెంబెర్ కీ.శే తాటికాయల (శాంత-)బాబు వారి కుటుంబ సభ్యులు దేవేందర్, కన్నయ్య, ఆగపాటి సుధాకర్, యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సింహులగూడెం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 మంది యువజన నాయకులు సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, బొల్లెపెల్లి మధుకర్ మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్ర గౌడ్, సంగం ముప్పిడి నరసింహారావు కట్కూరి సామెల్ రిపీక రమేష్, వెంకటస్వామి అరుణ్ గౌడ్ మచ్చ చిరంజీవి కట్కూరికుమార్, శేఖర్‌తో మరికొందరు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మండల నాయకులు బుర్ర రాజకుమార్ గౌడ్, మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గ్యాదరి భాస్కర్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి.రహీమ్ పాషా, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రతాప్, మండల నాయకులు తాళ్లపల్లి వెంకటనారాయణగౌడ్, వాకిట్టి సంపత్ రెడ్డి, గ్రామనాయకులు తీగల రామన్నగౌడ్, పల్లకొండ రమేష్, జంపాల మదన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజుకు అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపు తున్నారని మం డల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని తీతమాన్‌తండాలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కేఆర్ నాగరాజు కే మద్దతు ఇస్తున్నారని, ఈసారి ఎన్నికల్లో సరికొత్త మార్పుతో నూతన ఎమ్మెల్యేను చూడబోతున్నామని పర్వతగిరి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే పర్వతగిరి మండలం లోని జమాల్ పురం, చౌటపల్లి, గోపనపల్లి, గోరు గుట్టతండా గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చేతి గుర్తుకు ఓటు వేయాలని నాయకులు దబ్బేట నర్సయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాంకాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్‌లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు వంగాల రవీందర్, చల్లా వెంకన్న, మాసాని యాకుబ్, జిల్లా కనకయ్య, తాళ్ల రమేష్, కందికట్ల స్కైలాబ్, కాసార్ల రాములు, నరకుడు కుమారస్వామి, బోట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరూరి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ ఆపార్టీ శ్రేణులు ఆదివారం 14వ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. 14వ డివిజన్ పరిధిలోని మణి కంఠ కాలనీ, సాయి గణేష్ కాలనీ, బాలాజీ నగర్, ఏనుమాముల, కారల్ మార్క్స్ నగర్, ఇందిరమ్మ కాలనీ (ఫేస్-1, ఫేస్-2)లలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, ఎన్నికల ఇన్‌చార్జిలు ఊకంటి వనంరెడ్డి, వీర భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి.. ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..



మరో మారు ఆదరించి

ఆశీర్వదించండి: ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కట్ తప్పదని మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాపయ్యపేట, భోజెరువు, పుల్లయ్యబోడు తండా, తిమ్మరాయని పహాడ్, జోజిపేట, అక్కల్చెడ, పాత ముగ్దుంపురం, చెన్నారావుపేట తదితర కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేశారన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా 24 గంటల ఉచిత కరెంటును ఇస్తున్నదన్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు సంక్షేమంతో ప్రతి గ్రామం అభివృద్ధితో కలకలలాడుతుందని తెలిపారు. కాబట్టి మరింత అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలన్నారు. గత ప్రభుత్వాలలో ఇద్దరు సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలుగా ఉండి నర్సంపేటను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. నాపై పోటీ చేసే నాయకుడు దొంతి మాధవరెడ్డి ఐదు సంవత్సరాలుగా కనిపించకుండా, ఓట్లు రాగానే 6 గ్యారంటీలను చెప్పుకుంటూ మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మండల ఇన్‌ఛార్జి రాయుడి రవీందర్ రెడ్డి, జడ్పిటిసి పత్తినాయక్, సర్పంచ్ కుండే మల్లయ్య, సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి రామ్‌రెడ్డి, కొండవీటి ప్రదీప్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి: ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఉద్యోగులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ఆదివారం సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఆదివారం కలెక్టర్ ఆర్ ఓ లు షేక్ రిజవాన్ బాషా, అశ్వినీ తానాజీ వాఖడే, కృష్ణ వేణిలతో కలిసి ఉద్యోగులు ఓటును వినియోగిస్తున్న తీరును పరిశీలించి ఎన్ని కల సంఘం నిబంధనల మేరకు ప్రక్రియ జరగాల న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో నేటి నుండి 28 వరకు వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట్



నియోజక వర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫిసిలిటేషన్ సెంటర్లను ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈకేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును తప్పకుండా వేయాలన్నారు.

కౌంటింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

కౌంటింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం కలెక్టర్ పీ ప్రావీణ్య, వరంగల్ ఈస్ట్ రిటర్నింగ్ అధికారి రిజ్వా న్ భాషా షేక్, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్వి ని తానాజీ వాకాడేలతో కలసి మైక్రో అబ్జర్వర్స్, సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్, కౌంటింగ్ సిబ్బంది మొదటి విడత రాండమైజేషన్ చేశారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీకాంత్ ఎన్.ఐసి అధికారి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణంలోని 11వ డివిజన్‌లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారం లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ నమూనా బ్యాలెట్ ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిపై ఎలాంటి అవగాహన లేని నాయకులను, ఇతర పార్టీల వారిని గెలిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన లేక ప్రజలకు ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించలేక ఇబ్బందులు ఎదుర్కొన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నియోజకవర్గ పరిస్థితులపై అన్ని విధాలుగా అవగాహన కలిగి ఉన్న ఆరూరి రమేష్‌కు కారు గుర్తుకు ఓటు వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమనేని మోహన్ రావు, సిలువేరు కుమారస్వామి, మడిషెట్టి



లక్ష్మణ్, సిలివేరు రాజు, రామగిరి ప్రశాంత్, తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర్‌రావు, ఆకుల కమలాకర్, ఆకుల రాంచేందర్, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ విస్తృత ప్రచారం





నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ లక్ష మెజార్టీ లక్ష్యంగా ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల మధు, మండల నాయకులు మహమ్మద్ గౌస్-పాషా , బోట్ల ప్రభాకర్, ఉరుగొండ చింటూ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అలాగే మండలం లోని అన్నారం షరీఫ్ లో ఉప సర్పంచ్ రామసాని మధు ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కొంకపాక లో నాయకులు తండాలో గోరు గుట్ట తండా సర్పంచ్ వెంకన్న నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, తూర్పు తండా సర్పంచ్ విజయ రవి ఆధ్వర్యం లో ప్రచారం చేశారు. మండల కేంద్రంలోని పర్వతగిరిలో సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర రావు, ఉపసర్పంచ్ రంగుజనార్ధన్ ఎంపిటిసి మాడుగుల రాజు తదితర నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని దౌలత్‌నగర్‌లో యాదవ సంఘం జిల్లా నాయకులు చీమల భిక్షపతి, నాయకులు ఏర్పుల శ్రీనివాస్, దొనికే కొమురయ్య, బండి సాయిలు, ఆదొండ భిక్షపతి, వెంకన్న తదితర యాదవ సంఘం నాయకులు ఆరూరి రమేష్ గెలుపు కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు ఇస్తామని తెలిపారు.

బీఆర్ఎస్ భారీ ర్యాలీ

వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఆదివారం గ్రామ ఇన్‌ఛార్జి మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు ఆధ్వర్యంలో వడ్లకొండ గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పట్టాపురం వెంకట్ రాజ్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తక్కల పల్లి సంపత్ రావు, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వలందాస్ చిన్న రంగయ్య, వడ్లకొండ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి దాడి వినయ్ వడ్లకొండ టిఆర్ఎస్ పార్టీ 500 మహిళలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దాల వెంకన్న, దేవేందర్, కుమారస్వామి, రామచందర్, ఏలియా, మంద కొమ్మాలు, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొని ఆరూరి రమేష్ గెలుపు కొరకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, మహిళలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

ఎమ్మెల్యేగా నా భర్తను గెలిపించండి: ఎమ్మెల్యే సతీమణి ఆరూరి కవిత

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో నా భర్తను ఆదరించి గెలిపించాలని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీ మణి ఆరూరి కవిత ఓటర్లను అభ్యర్థించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి మడికొండ, భీమారం, గోపాల్‌పూర్ గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ హ్యాట్రిక్ గెలుపుకు సహకరించాలని ప్రజలను వేడుకున్నారు. అనంతరం మడికొండ, భీమారం, గోపాలపూర్, గుండ్ల సింగారం లోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో, డివిజన్‌లలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు జక్కుల రజితవెంకటేశ్వర్లు, సిరంగి సునీల్‌కుమార్, ఆవాల రాధికారెడ్డి, మునిగాల సరోజనకరుణాకర్, మాజీ దేవస్థానం చైర్మెన్ అటికం రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు ఆవాల రాధికారెడ్డి, మునిగాల సరోజన కరుణాకర్, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్, మనింద్రనాథ్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర హయాంలోనే శాయంపేట మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గండ్ర దంపతులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తలకు కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంబర్తి సంతోష మల్లేష్, ఉప సర్పంచ్ సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నా రమేష్, ప్రధాన కార్యదర్శి ఎంబటి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ తోట శీను, యూత్ అధ్యక్షులు గొల్లపల్లి సునీల్, సోషల్ మీడియా కన్వీనర్ పెంబర్తి వినయ్, నాయకులు తోట శరబంధం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపి టిసిలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాల మాయ మాటలను నమ్మవద్దని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు భూమి పట్టాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తా: సీపీఐ అభ్యర్థి సాంబయ్య

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి భూమి పట్టాలించేంతవరకు ఉద్యమి స్తానని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి వంగరి సాంబయ్య గుడిసెవాసులకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన సందర్శించి గుడిసెవాసులతో మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బీరువా గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ పోరాటంలో మొదటి నుండి భాగస్వామ్యమై ఉన్నానని ఎన్నికలలో ఓడిన గెలిచిన మీ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు, భూమి పట్టాలు ఇచ్చేంతవరకు మీలో ఒకడిగా పోరాడుతానని హామీ ఇచ్చారు. .

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లైయింట్ శ్రీ పీట్ల సంతోష్ R/o.H.No.2-9-1206, వడ్డేపల్లి, హన్మకొండ పట్టణం & జిల్లా గారు ఖాళి స్థలము plot No. 15 దాని విస్తీర్ణం 196 చ.గజములు మరియు Plot No. 16 దాని విస్తీర్ణం 170 చ.గజములు, మొత్తము 366.00 చ॥ గజములు గల స్థలం సర్వే.నెం. 877 (0ld) 830 / A, B, C (New). వడ్డేపల్లి, హన్మకొండ పట్టణం & జిల్లాలో గల ఆస్థిని శ్రీ. అడిదెల బుచ్చిరెడ్డి మరియు శ్రీ అడిదెల శ్రీనివాస్ రెడ్డి గార్ల నుండి రిజిస్టర్ట్ విక్రయ దస్తావేజు నెం. 17005/2023 ద్వారా పొందియున్నారు. ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై డాక్యుమెంట్ కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 5795/2004-(original) ఇల్లు షిఫ్టింగ్ చేస్తున్న సమయములో వడ్డేపల్లిలో పోయినది ఎవరికైనా దొరికినచో నాకుగాని నా యొక్క క్లయింట్‌కి గాని అప్పగించగలరని తెలియ జేస్తున్నాము ఒక వేళ ఎవరైనా అట్టి దస్తావేజు పై ఎటువంటి లావాదేవిలు జరిపిన చెల్లనేరవు మరియు వారిపై చట్టరిత్య సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

THALLAPALLY SAYANNA.
B.A.L.L.B
ADVOCATE
2-11-297,Vidyaranyapuri
Hanmakonda,
Cell:9440536898

బీసీ కులాలన్ని ఐక్యంగా మద్దతు ఇవ్వడం సంతోషం: చీఫ్ విప్ దాస్యం



చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కు మద్దతు తెలిపిన 37 బీసీ కులాలు

నవతెలంగాణ-హన్మకొండ

బీసీ కులాలన్ని ఐక్యంగా బీసీ బిడ్డకు మద్దతు కలిపి గెలిపించడానికి కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హంటర్ రోడ్ లో గల విష్ణు ప్రియ గార్డెన్స్‌లో బిసి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ బీసీలు అంతా కలిసి ఒక బీసీ బిడ్డకు మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. 37 కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. బీసీలకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉంటానని, ఏదైనా అవసరం ఉంటే నా వద్దకు వస్తే పని చేస్తానన్నారు. నా అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, నా గెలుపు కోసం అన్ని కులాలు, అన్ని వర్గాలు ఇక్కడికి వచ్చి ఏకగ్రీవంగా తీర్మానిస్తూ నాకు మద్దతు ఇవ్వడం పట్ల భారీ మెజారిటీతో గెలుస్తాం అనే ధీమాను వ్యక్తం చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బీసీల నాయకత్వంలో ఎన్నో ఏళ్లుగా పనిచేసినటువంటి వ్యక్తి దాస్యం వినయ్ భాస్కర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జయశంకర్ ఆశయాలను పునికి పుచ్చుకొని, కేసీఆర్ సాధించి నటువంటి తెలంగాణలో అట్టడుగు వర్గాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయన్నారు. బీసీలకు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ సుందర్ రాజు యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో మీకేమైనా ఆపద వస్తే మన బీసీ నాయకుడు వినయ్ భాస్కర్ ఉన్నాడని, ఎటువంటి ఆర్భాటాలు లేకుండా మనలో ఒక వ్యక్తిగా, మన ఇంటి మనిషిగా, మన సమస్యలన్ని విని పరిష్కరిస్తాడని ఈ సందర్భంగా తెలిపారు. మన బిడ్డను మనం కాపాడుకోవాలని, మన బిసి బిడ్డను మనం గెలిపిం చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాజు, సీనియర్ నాయకులు పొడిశెట్టి అనిల్‌కుమార్, కోరబోయిన సాంబయ్య, జనార్ధన్ పటేల్, రాజేష్, వేణుమాధవ్, లింగమూర్తి, ప్రశాంత్, రవీందర్, రామ్మూర్తి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజు, లక్ష్మీ ప్రసాద్, రవి,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించండి: బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఈసారి అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించండని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం మండలంలోని మలక్‌పల్లి, ధర్మాపురం పెద్ద పెండ్యాల, నారాయణగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, వారి ఆశయ సాధనలో రైతు సంక్షేమమే ధ్యేయంగా పల్లెలు బాగుంటేనే పట్టణాలు బాగుంటాయనే ఉద్దేశంతో అపార భగీరథుడిగా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బంగారు తెలంగాణ దిశగా తీర్చిదిద్దేందుకు మరొక అవకాశాన్ని అందివ్వాలని కోరారు. చాలా సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు సుస్థిర పాలన అందించేందుకు నాకు అవకాశం ఇచ్చారని అందుకు దాదాపు 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో స్టేషన్ ఘన్పూర్ ప్రజలకు నేను నా జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఈఒక్కసారి అవకాశాన్ని ఇస్తే ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అలాగే గెలిచిన సంవత్సరంలోపు కరుణాపురం ఫ్లైఓవర్ వంతెన నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ మునిగేల రాజు, సర్పంచులు ఎర్రబెల్లి శరత్, గోనెల సమ్మక్క రాజయ్య, మునిగాల యాకోబు, ఆకారపు అన్నమ్మ, పెసరు రమేష్, నాయకులు బేర మధుకర్, సోంపల్లి కరుణాకర్, చాడ కుమార్, బోడ్డు ప్రభుదాస్, రాజ్ కుమార్, విన్ను, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాలకు ప్రాధానతనిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ రెడ్డికాలనీలోని జిల్లా సహకార ఉప్పర సంఘం సగర ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో భారీ సంఖ్యలో కుల సంఘాలు మద్దతు తెలపడం సంతోషకరమని, అదే ఆనందంగా ఉందన్నారు. చాలా సందర్భాల్లో కలిసామని, అనేక సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించానన్నారు. మీతో నాకు ఉన్నటువంటి అనుబంధం ఇప్పటిది కాదని, ఎల్లప్పుడూ మీలో ఒక కుటుంబ సభ్యుడిగా, ఒక అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా ఉండి పని చేస్తానన్నారు. .చిన్న చిన్న వ్యాపారాలు చేసుకున్నటువంటి మీకు నా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని, అదేవిధంగా సంక్షేమ పథకాల్లో కూడా అవకాశాలు కల్పిస్తానన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని, భవన నిర్మాణం కోసం నిధులను కూడా కేటాయిస్తానన్నారు.ఈనెల 30వ తేదీన జరిగేటువంటి ఎన్నికల్లో ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, అదేవిధంగా మీకుటుంబ సభ్యులను కూడా పాల్గొనేలా చేసి ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జిల్లా నాయకులు ఉప్పర సంఘం కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖత్రి మిత్ర మండలి మద్దతు సంతోషకరం: చీఫ్ విప్

హన్మకొండ:

కుల సంఘాలకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సముచిత న్యాయం కల్పిస్తున్నామని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కుల సంఘాలన్నీ ఓటింగ్ లో పాల్గొనాలని టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం విజ్ఞప్తి చేశారు. ఆదివారం బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖత్రి మిత్రమండలి, ఎస్ఎస్ కే సమాజ్ వారి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టంకు ప్రసాద్ సభా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో భారీ సంఖ్యలో కుల సంఘాలు మద్దతు



తెలపడం సంతోషకరమని, అదే విధంగా ఖత్రి మిత్రమండలి మద్దతు తెలపడం ఆనందంగా ఉందని అన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరు పాల్గొని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం.సుమారు 30 మంది వివిధ పార్టీలకు చెందినటువంటి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్ళపల్లి జానార్దన్ గౌడ్, సీనియర్ నాయకులు కోరబోయిన సాంబయ్య, మర్రి జనార్దన్ పటేల్,శిరీష్, నీలం సుహాస్, ప్రశాంత్,సురేష్, సాయినాథ్, విశ్వనాధ్, రాజు, కష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

సోమిడీలో దాస్యం రేవతి భాస్కర్ ప్రచారం..

నవతెలంగాణ-కాజీపేట



62వ డివిజన్ సోమిడీ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్ ఆదివారం ఇంటిని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్, బిజెపి పార్టీ చెందిన పలువురు యువతను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుందని, నియోజకవర్గ పరిధిలోని సోమిడీలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం కారు గుర్తుపై ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ కృష్ణ, రైతుబంధు సమితి సభ్యులు సంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివ, ఆర్టిపి మెంబర్ కటపురం రాజు, బొల్లికొండ యాదగిరి, పాము రాజేష్ కుమార్, మహిళలు పాలడుగుల అనిత, విజయ, సానియా, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా అధికారులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలలో (2023) జిల్లా అధికారులు పలువురు తమ ఓటు హక్కును ఆదివారం వినియోగించుకున్నారు. స్థానిక ఏబీవీ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ (ఫెసిలిటీ సెంటర్)లో జిల్లా అధికారులు స్వీప్ నోడల్ ఆఫీసర్ వి.వినోద్ కుమార్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి.రాజేంద్రప్రసాద్, బచ్చన్నపేట, తరిగొప్పుల తహసీల్దార్లు నాగదివ్య, విశాలాక్షి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్



మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ వచ్చిన వారు ఓటు వేయని వారు ఓటు వేసి తమ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఉద్యోగుల ప్రతిజ్ఞ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత దేశ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని అధికారులు ఉద్యోగులతో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్తులు పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేముగా సమర్పించుకుంటున్నామని, ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ఠపూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత కలెక్టర్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని, సిపిఓ ఇస్మాయిల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, సూపరింటెండెంట్‌లు మన్సూర్ అలీ, శ్రీనివాస్, డీటీలు శంకర్, నరేష్, సంధ్య, కలెక్టరేట్ కార్యాలయ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అబ్బయ్య మృతి తీరని లోటు

నవతెలంగాణ-లింగాలఘనపురం

అబ్బయ్య మరణం సీపీఎంకు తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి తూటి దేవాదానం అన్నారు. ఆదివారం మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు జోగు అబ్బయ్య శనివారం రాత్రి మరణించారు. అబ్బయ్య మృతదేహానికి సీపీఎం పార్టీ మండల బాధ్యులు తూటి దేవదానం ఎర్ర బట్ట కప్పి నివాళులర్పించారు. అబ్బాయి ఆ గ్రామంలో సీపీఎం పార్టీని నిర్మాణం చేశారు. కుందారం గ్రామంలో భూ పోరాటంలో పాల్గొని తన సొంత గ్రామంలో పేదలకు కూలీ పెంచాలి, భూమి పంచాలని పోరాటాన్ని చేశారు. ఎర్రజెండా చేతపట్టిన నాటి నుండి నేటి వరకు వేరేపార్టీలకు వెళ్లేవారు కాదు. ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం నడిపేవారు. అలాంటి నాయకులు లేని లోటు వాడిచర్ల గ్రామంలో కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోసంగి శంకరయ్య, మచ్చ వెంకటేష్, శాఖ కార్యదర్శి వంగ సత్తయ్య, గండి అంజయ్య, జి.అంజయ్య, కడారి శ్రీను, నల్ల కుమార్ పాల్గొన్నారు.



బీజేపీని సమర్థించాల్సిన అవసరం లేదు

- బీజేపీకి మంద కృష్ణ మద్దతు బాధాకరం
- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మనందరం అంబేద్కర్ వారసులమని, కుల వివక్షకు గురై, కుల, మతాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాటం చేస్తున్న వారమని,విద్వేషాల్ని రెచ్చగొడుతూ కుల,మత వ్యవస్థను ప్రోత్సహిస్తున్న బీజేపీని సమర్థించడానికి వీలులేదని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘనపూర్ మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నియోజకవర్గంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బీజేపి పేదల జీవితాలతో రాజకీయం చేస్తున్నదని అందరం డాక్టర్ అంబేద్కర్ వారసులమని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వ్యక్తులమని, కుల వ్యవస్థకు మతవిద్వేషాలకు పోరాడే వ్యవస్థ మనదన్నారు. మనువాదం, కుల వ్యవస్థ, మతవిద్వేషాలను రెచ్చగొట్టి దళితుల పైన దాడులు చేస్తున్న బీజేపీకి మందకృష్ణ మద్దతు తెలపడం చాలా బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద క్రిష్ణ అధ్వర్యంలో జరిగిన సభకు పీఎం మోడీ వచ్చినా ప్రకటన చేయలేదని, కమిటీ వేస్తామని మాత్రమే చెప్పడం దురదృష్టకరమన్నారు. వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే, కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ లబ్ది చేయడం లేదన్నారు. ఏదిఏమైనా ఏ రాజ



కీయ పరిస్థితులున్నా వంద శాతం వర్గీకరణకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వర్గీకరణ డిమాండ్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, మాడాసు వెంకటేష్, చేపూరి వినోద్, జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా, మోహన్, చిన్నస్వామి, సంజీవ, రాజేష్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈపీబీడీఓ కడియంకు సంపూర్ణ మద్దతు

బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి, బయో డీజిల్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు లింగంపల్లి చంద్రశేఖర్ అన్నారు. విద్యా వంతులు,మేధావి, రాజకీయ అనుభవం కలిగిన కడియంను అసెంబ్లీకి పంపించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చట్టబద్ధత కల్పిస్తారనే భావనతో పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్, రాములు, సురేందర్‌రెడ్డి, రమేష్, బాలరాజు, బిక్షపతి, యాకయ్య, అను, గిరిబాబు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే.. కాంగ్రెస్‌ను గెలిపించాలి

- నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే.. కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేయాలని స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం మండలంలోని చాగల్, మీదికొండ,కొత్తపల్లి, తాటికొండ, జిట్టేగూడెం తండా, పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 యేండ్ల రాజకీయ అనుభవం అని చెబుతున్న కడియం నియోజకవర్గానికి చేసిన మేలు శూన్యమన్నారు.ప్రజల శ్రేయస్సు మరచి, రాజయ్య, శ్రీహరి విమర్శలకే సరిపోయిందన్నారు. అహంకారి, గర్విష్టి, మహిళా ఆధిపత్యాన్ని ఒప్పుకోలేని దుర్మార్గుడు కడియం శ్రీహరి అని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలో చేరి పదవులు అనుభవించిన కడియం, నాడు ఊర్లల్లో ప్రజల్ని బెదిరించి,420మందిని ఎన్‌కౌంటర్లు చేపించారని తన పార్టీ నాయకుడు హరీష్ రావు అన్నారని గుర్తు చేశారు. చెప్పిన వారిపై కేసులు లేవు గానీ, తమ గెలుపుకు భయపడి ఇప్పటికే నెల కాలంలో తనపై కడియం శ్రీహరి మూడు కేసులు నమోదు చేశారన్నారు. రైతు మేలు కోసం ప్రాజెక్టులు నెలకొల్పిన ఘనత కాంగ్రెస్‌కి దక్కుతుందన్నారు. మహిళాసత్తా ఏంటో చూపిస్తామని రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆదరించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, గుగ్గిళ్ళ ఐలయ్య, మోడెం రాజయ్య, సుమన్ నాయక్, కోరుకొప్పుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీ పథకాల పై అవగాహన

లింగాలఘనపురం : మండలంలోని మాణిక్యపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు చిటకోరు సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 6 గ్యారెంటీలను వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బస్వగాని అనిల్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు చాపల కనకరాజు, రాగం నారాయణ, భూషబోయిన సురేష్, నర్రా శరబరెడ్డి, డేగల రాజు, చపల కుమార్, చౌదరాపల్లి నవీన్ పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ విజయమనోహర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రమేష్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ఆరు గ్యారెంటీ పథకాల ను ప్రకటించారు. బీఆర్ఎస్ పాలన అవినీతిఅక్రమాలు, కమిషన్‌లకు పరిమితమైందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని కోరారు. ఇందిరను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేశాను ఆదరించండి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని ముత్తారం, తొర్రూరు, రాఘవపురం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలను మోసం చేసేందుకే 6 గ్యారంటీలతో ప్రజల ముందుకు వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మోసాలను ప్రజలు నమ్మరాదని కోరారు. అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశామని, ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్ మాయ మాటలకు బ్రోకర్లు మోసపోతున్నారని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి గుణపాఠం చెప్పాలని బ్రోకర్లను అంతమొందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రజలు బోనాలు బతుకమ్మలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని జిడికల్, నెల్లుట్ల గ్రామం ఎస్సీ కాలనీ గ్రామ శాఖ అధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ఈవీఎం నామునా చూపించి ప్రచారం చేశారు.కడియం శ్రీహరిని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో...

మండలంలోని మాణిక్యాపురం, నెల్లుట్ల గ్రామలలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశానుసారం ఆదివారం 217 బూత్ కమిటీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ మెంబెర్‌లు గడప గడపకు తిరిగి ఓటర్లకు నమూనా బ్యాలెట్ పై ఓటు వేసే విధానాన్ని తెలియపరుస్తూ ప్రచారం చేశారు. పలు అంశాలపై చర్చించి కడియం శ్రీహరిని భారీ మెజారిటితో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



యశస్విని రెడ్డి గెలుపుకు మద్దతుగా కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడు గూడ రవీందర్‌తో పాటు 20 మంది యువకులు బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం ఆదివారం కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన వారిని వలస ఓటర్లుగా చిత్రీకరించడాన్ని వారు ఖండించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిని ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి భాస్కర్, మల్యాల సోమరాజు,మజ్జిగ భాస్కర్, జెట్ట కుమార్, దయ్యాల నరేష్, దయ్యాల వెంకటేష్, దయ్యాల వినయ్, మజ్జిగ కృష్ణ, మజ్జిగ అశోక్, గూడ రవీందర్, బొడిగే అంజయ్య, నోముల వేణు, యాట రాజు, ఓరుగంటి బిక్షపతి, ఆనంతోజు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత మా ప్రభుత్వ లక్ష్యం : కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని

నవతెలంగాణ-దేవరుప్పుల

పార్టీలకు,కులాలకు అతీతంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో పారదర్శకంగా పాలన అందించి ప్రజల మన్ననలను పొందారని అదే విధంగా కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల యశస్విని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని పెద్దతండ, మాదాపురం, తూర్పు తండా, దుబ్బతండా, దేవుని గుట్టతండా, పోట్టిగుట్టతండ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి పర్యటించారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అనంతరం సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు ఒక్కరు కూడా అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం కల్వకుంట్ల కుటుం



బం మాత్రమే బాగుపడిందని, తెలంగాణ కోసం 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే, ఏ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించని నీచులు బీఆర్ఎస్ నాయకులని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. రాబోయే నాలుగు రోజులు ప్రతీ కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, సీనియర్ నాయకులు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా గెలుపు కోసం మండల శ్రీరాములు ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పల్లా గెలుపు కోసం ఎక్స్ అఫ్కో చైర్మన్ మండల శ్రీరాములు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని 120 వ బూతులో మండల శ్రీరాములు తోపాటు మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,వార్డ్ నెంబర్ కక్కర్ల మమత రాజు, గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, కనకయ్య, మహేందర్ రెడ్డి, నరసయ్య, మహేందర్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్, హాస్పిటల్ ఏరియా, శివాలయం వీధి, బొడ్రాయి ఏరియాలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మండ రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, సీనియర్ పార్టీ నాయకులు బేరి వెంకన్న, సీఐటీయూ మండల నాయకులు వెన్ను మోహన్ తదితరులు పాల్గొన్నారు.





శంకర్ నాయక్ రావద్దంటూ నిరసన

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల ప్రచారంలో గుండెంగ గ్రామానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రచారంలో భాగంగా శంకర్ నాయక్ గ్రామంలోకి రావద్దు అంటూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం గ్రామంలోని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రానా ప్రతాప్ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు శంకర్‌నాయక్ రాక కోసం వేసి చూస్తున్న క్రమంలో మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామంలోకి రావద్దంటూ ముళ్ళకంప టైర్లు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామానికి న్యాయం జరగలేదని హామీలు నెరవేర్చ లేదంటూ గ్రామంలోకి రావద్దంటూ నినాదాలు చేశారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను సర్దిచెప్పి అక్కడి నుండి పంపించారు. తదుపరి ఎమ్మెల్యే శంకర్ నాయక్ టిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుల చేరికలు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మండల అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఆత్మ మండల కమిటీ నాయకులు సుద్దపల్లి నారాయణ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ గ్రామ కోఆర్డినేటర్ సూరం రవీందర్ రెడ్డి అధికార బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మండలంలో వీరి చేరికతో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ అని మండల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీటీసీ మోహన్, భూక్యా లక్ష్మి(గణేష్), జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి, కేతమల్లు, కోడి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, లింగయ్య, కోయగురి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

దయన్న మళ్ళీ గెలిచి వస్తాడు : ఓయూ జేఏసీ


నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓయూ జేఏసీ కన్వీనర్ వెంకటేష్ పిలుపు నిచ్చారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అన్ని వర్గాల వారు దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్లవేళలు దయన్న అంటే నేనున్నా అనే నాయకుడు కావాలా..? టూరిస్ట్ లాగా వచ్చిన వ్యక్తి కావాలా..? మీరు నిర్ణయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సుధీర్‌కుమార్, ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జి.హరినాథ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుకొండ రామకృష్ణ, రాష్ట్ర యువజన నాయకుడు అందె రవి, కుమార్, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి గెలుపుకు ముమ్మరంగా ప్రచారం

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సీపీఎం పార్టీ తరపున పోటీచేస్తున్న దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, భూక్య హరినాయక్‌లు కోరారు. ఆదివారం గార్ల పట్టణం, ముల్కనూరు, పెద్ద కిష్టాపురం, పినిరెడ్డిగూడెం, వెంకటాపురం తండ, కంసాలితండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ చట్టసభలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థులు ఉండటం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వి.పి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, యం.నాగమణి, ఎల్లయ్య, కె.ఈశ్వర్ లింగం, జె.సత్యం, బి.లోకేశ్వరావు, జి.వశ్యా, రాము, జి.వీరభద్రం, వి.పద్మ, సీతారాం, బాలా, కె.సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మకండి : మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గూడూరు

మాయదారి కాంగ్రెస్ వాళ్ల మాయ మాటలు నమ్మవద్దు అంటూ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం గూడూరు మండలంలోని గుండెంగా, తేజావత్ రామ్ సింగ్ తండాల్లో గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన పదేళ్లలో ఎక్కడలేని విధంగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతులకు రైతు బీమా, రైతుబంధు, గిరిజన రైతులకు అర్హులైన వారందరికీపోడు భూములకు పట్టాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు. కాంగ్రెస్ వాళ్ల మాయమాటలు చెప్పే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని సూచించారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా అభివృద్ధి బాటలు వేస్తున్న మరోసారి ము



ఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ముచ్చటగా శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. తదుపరి శంకర్ నాయక్ రామ్ సింగ్ తండా గుండెంగ గ్రామపంచాయతీలోని ప్రతీ తండాకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పూల దండలతో, బంతిపూలతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ప్రజలతో కలిసి ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్య నాయకులంతా నృత్యాలు చేశారు. తదుపరి రాజన్నపల్లి, బోల్లపల్లి నాయకపల్లి, తీగలలేని గ్రామాలలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, వైస్ ఎంపీపీ ఆర్య వీరన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బోడ కిషన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, స్థానిక నాయకులు కటార్ సింగ్, సంపత్ రావు, కోడి రవి, పెసరి శివ, నవీన్, శ్రీనివాస్, వీరన్న, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాకోర్లు

- చెరువులు, ప్రభుత్వం భూములు అన్యాక్రాంతం
- రోడ్లు కూడా కబ్జా చేశారు
- కాంగ్రెస్ గెలుపు ఖాయం
- జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహబూబాబాద్ నియోజకవర్గంలో భూములు, చెరువులు, ప్రభుత్వం, పేదల భూములు, దళిత గిరిజన అసైన్డ్ భూములు కబ్జా చేశారని, అందిన కాడికి దండుకున్నారని మహబూబాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఓటమి ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ విజయవాడలో దూసుకుపోతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, మండల నాయకులు కాటా భాస్కర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో జన్నారెడ్డి భరత్ చంద్రరెడ్డి విలేకర్ల సమావేశంలో భరత్ చంద్ర రెడ్డి కాటా భాస్కర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో శంకర్ నాయక్ అండదండలతో ఆపార్టీ నాయకులు అందిన కాడికి దండుకున్నారని ప్రభుత్వభూములన్నీ ఆక్రమించారని విమర్శించారు.మహబూబాబాద్ చుట్టుపక్కల ఉన్న 551, 287 సర్వే నెంబర్లతో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, దళిత గిరిజన అసైన్డ్ భూములను లాక్కున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవాలయం సమీపంలో తమ సామాజిక వర్గానికి చెందిన గుడి పేరుతో ఐదు ఎకరాలు ఆక్రమించారని, ఆ గుడికి వెళ్లడానికి దారి కోసం అనంతరం గ్రామానికి చెందిన పేద బీసీ రైతుకు



చెందిన మిరప తోట తొలగించి రోడ్డు వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం చెరువు ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ప్రభుత్వ నిధులు మంజూరు చేయగా ఆ కాంట్రాక్టర్‌మ కమిషన్ పర్సంటేజ్ ఇవ్వకపోవడంతో పనులు చేయకుండా అడ్డుకున్నారని, ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. నిజాం చెరువు అభివృద్ధి కోసం సుందరీకరణ కోసం ట్యాంక్ బండ్ ఏర్పాటు కోసం వచ్చిన నిధులు ఏమయ్యా అని ప్రశ్నించారు.నిజాం చెరువు సమీపంలో ఉన్న భూపాలపురం గ్రామానికి చెందిన ముదిరాజులు వెళ్లడం కోసం బస్టాండ్ వద్ద నుంచి ఉన్న రోడ్డును కూడా ఆక్రమించారని ఆ చెరువు భూములను ఆక్రమించుకోవడం కోసం రోడ్డుపై వెళ్లకుండా అడ్డంగా కందకాలు తీశారన్నారు. ఆ రోడ్డు బంద్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి ఖాయమైందని,అది జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణ చేస్తున్నారన్నారు.నియోజకవర్గ అభ్యర్థిగా నీతి నిజాయితీ మచ్చ లేని డాక్టర్‌గా డాక్టర్ భూక్య మురళి నాయక్ విజయ పదంలో దూసుకుపోతున్నారని నియోజకవర్గ ప్రజలంతా మురళి నాయక్ గెలుపు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశంలో నాయకులు దేవరం ప్రకాష్‌రెడ్డి, మిట్టగంటి రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్,మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ నిమ్మల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.



ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని బాలాజీపేట గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, సర్పంచ్ వాంకుడు జగన్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఉద్దేశించి హరిప్రియ చేసిన అభివృద్ధిని ఉద్దేశించి ఓటర్లకు తెలియజేశారు.



కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఐలబోయిన సమ్మక్క టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో గూడూరు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకోబ్ పాషా,యూత్ నాయకులు బుడిగ సతీష్ గౌడ్,మండల నాయకులు కన్నబోయిన వెంకన్నలు పాల్గొన్నారు.

ఎన్డీ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని బాలాజీపేటలో డోర్ పోస్టర్లు వేస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎస్‌డిఎల్‌సి నాయకులు తోకల వెంకన్న, ప్రగతిశీల యువజన సంఘం మండలాధ్యక్షులు గుడిబోయిన రమేష్,పార్టీగ్రామకార్యదర్శి కొత్త రామ దాసు, ఎర్రమళ్ళ వెంకన్న, చిన్న వెంకన్న, గంగరబోయిన రమణయ్య, నిమ్మరబోయిన సహదేవ్, ఎర్ని వెంకటేష్, గుడిబోయిన బిక్షం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారంటీలు అమలు

- కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకవస్తే ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేసి రాష్ట్రంలో సుపరిపాలనా అందిస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ధనియాకుల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కనకయ్య మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియమాల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చారని, దళిత బంధు, బీసీ బంధు ఇస్తామని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టంకట్టనున్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.బీఆర్



ఎస్ ప్రభుత్వంలో మోస పోయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ రోడ్ షోలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి,వైఎస్ ఆర్‌టిపి నియోజకవర్గ నాయకురాలు బి.సుజాత, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,ఎంపిటీసిలు మాళోత్ వెంకట్‌లాల్, పి.సుజాత, వైస్ ఎంపిపి కె.శ్రీనివాస్,కాంగ్రెస్‌నాయకులు జలీల్, ఆర్.వెంకట్రామయ్య, జి.వెంకటరెడ్డి,జి.శ్రీను,బి.నాగేశ్వరరావు, ఎస్.ప్రవీణ్ కుమార్, జి.రాంసింగ్,బి.హతిరాం, టి. కృష్ణ, నాగరాజు, జె.రమేష్, జి.కిషన్, బి.శ్రీను పాల్గొన్నారు.

మండలం లోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని ఎల్కేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు, మరియు వ్యవసాయ కూలీలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000, రూ 12000 కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు రూ.500 బోనస్ అందజేస్తుందన్నారు. అనంతరం ఆరు గ్యారంటీ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వామన్ రావు,రామారావు,షాహిన్ ఖాన్, ఇర్షాద్,షాకీర్ ఖాన్, కాలిమ్, షాంశీర్,మంజూర్ తదితరులు పాల్గొన్నారు



మంథనిలో శ్రీధర్‌బాబు గెలుపు ఖాయం

ఆరు గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు

నవతెలంగాణ- కాటారం

మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబు గెలుపు ఖాయమని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండారావు అన్నారు. ఈ సందర్భంగా కాటారం మండలం దేవరంపల్లి గ్రామం దుద్దిళ్ శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి దినేష్ గూండారావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తి పథకాలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతారని పేర్కొన్నారు. మంథనిలో శ్రీధర్ బాబు గెలుపు ఖాయమని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని తాము చాలాచోట్ల విన్నామని అన్నారు తెలంగాణలోని కెసిఆర్ కుటుంబ పరిపాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. కర్ణాటకలో మహిళలందరికీ రాష్ట్ర మొత్తం మీద ఉచిత బస్సు సదుపాయం కల్పించామని అన్నారు. గడిచిన సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్‌లో ప్రతి ఒక్క కుటుంబ పెద్ద మహిళ పేరిట కోటి పది లక్షల రూపాయల నగదును అందించామని అన్నారు. కరెంటు బిల్లులను సైతం రాష్ట్ర ఖజానా నుంచి చెల్లించడం జరిగిందని నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని పేర్కొన్నారు. తాను ఆరు సార్లు గెలిచినట్లు దినేష్ గుండురావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీధర్ బాబు గెలుపుతోనే నియోజకవర్గం సంక్షేమం

సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిపేస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు గెలిస్తేనే నియోజకవర్గం సంక్షేమంగా ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఎంపిటిసి-2 బూత్ 249లో ఆదివారం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ అమలు కానీ హామీలు,మాయమాటలు నమ్మకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. మంథని నియోజకవర్గంలో విద్య,వైద్యం పై శ్రీధర్‌బాబు పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద సాగర్, ఆకుల శ్రీనివాస్, రవిందర్ రావు, రాములు, రమేష్,గోపి, ఐలయ్య, సురేష్,అశోక్,మాచర్ల రామస్వామి,ఓదెలు, సారయ్య, చెంద్రయ్య, లింగయ్య, ఎల్లయ్య, మల్లేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పలిమెల మండల కేంద్రానికి 30పడకల ఆస్పత్రి తీసుకొస్తా

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-పలిమెల/మహాదేవపూర్/మల్హర్‌రావు

ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మండలానికి 30 పడకల ఆసుపత్రిని తీసుకువస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు మండల ప్రజలకు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పలిమెల మండలం లెంకలగడ్డ, పంకెన, మొదెడ్, బోడాయి గూడెం, అప్పాజీపేట, పలిమెల, కామన్‌పల్లి, ముకునూర్, నిల్లంపల్లి, బురుగు గూడెం, దమ్మూర్ సర్వాయిపేట,గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూస్వామ్య పటేల్ పట్వారి వ్యవస్థను వ్యతిరేకిస్తూ అటవిబాట పట్టిన మన బిడ్డల ప్రాణాలు తీసిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీదని విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీలోకి ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ నక్సలైట్లను, రౌడీలను, స్మగ్లర్లను చేర్పించుకుని మంథని ప్రాంతాన్ని రాయలసీమ సంస్కృతిని తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మాజీలు, రౌడీలు తుపాకులతో రోడ్ల మీద తిరిగే పరిస్థితులు వస్తాయని ఆరోపించారు. తాను రాజకీయ ఎదుగుదలకు అడ్డుగా ఉన్నానని రాజకీయంగా అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. పదేండ్ల క్రితం లెంకలగడ్డ, పంకెన, పలిమెల గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులు ఉండేవో ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు ఆలోచన చేయాలన్నారు. తాను గత ఎన్నికల్లో ఓడిపోకపోతే పలిమెల లిఫ్ట్ పూర్తి చేసేవాడినని, పంకెన వద్ద లిఫ్ట్‌ఇరిషన్‌తో పాటు రోడ్డుపూర్తయ్యేవన్నారు. మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సమస్యలను పరిష్కరించడం అనేక సంక్షేమ పథకాలు, అభివద్ధి పనులు చేస్తూ యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తందన్నారు. ఈ ప్రాంతంలోని వాగులపై బ్రిడ్జిలు





నిర్మించి రాకపోకలు మెరుగుపరిస్తే నాడు కాంగ్రెసపార్టీ అభ్యర్థి ఆ బ్రిడ్జిలను తామే నిర్మించామని గొప్పలు చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనీఫెస్టో చైర్మన్‌గా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి బీసీల సంక్షేమం కోసం మేనీఫేస్టోలో ఏ పథకం పెట్టకపోవడం బీసీల పట్ల ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో ఆలోచించాలన్నారు. మీ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఐదేండ్లలో ఏం చేశాడని ఆలోచన చేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ అధికారంలోకి రాగానే గత సంక్షేమ పథకాలతో పాటు మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు అమలు చేస్తామన్నారు. మీ బిడ్డగా ఆదరించి తనను ఆశీర్వదిస్తే ఐదేండ్లు గొప్పగా పని చేస్తానని స్పష్టం చేశారు.

మీ భవిష్యత్ తీర్చిదిద్దే బాధ్యత నాదే

ఉన్నతంగా చదువుకున్న యువకుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత నాదేనని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. మండలంలోని తాడిచర్ల హైస్కూల్‌లో చదువుకున్న తాడిచర్ల, కాటారం మండలంలోని దామెరకుంట, గంగారంకు చెందిన 2013 టెన్త్ బ్యాచ్ యువకులతో ఆయన బిరెల్లి రజినీ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కొయ్యూర్ నాగులమ్మ వద్ద నిర్వహించారు. పుట్ట హాజరై మాట్లాడారు, ఈ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలువడం ఆనందంగా ఉందన్నారు. నాడు ఎమ్మెల్యేగా నాలుగేండ్లలో ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ఈసారి కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో గోదావరి, మానేరు, సింగరేణి, అటవీలాంటి వనరులు ఉన్నాయని, వీటి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికంగా ఉన్న ఏఎంఆర్ కంపెనీలో అనేక పరికరాలు సప్లై చేస్తుంటారని, ఆ పరికరాలను ఇక్కడే తయారు చేసి మనమే సప్లై చేసేలా వ్యాపారాల అభివృద్ధికి ఆలోచనలుచేస్తున్నట్లు చెప్పారు. గోదావరిపరివాహక ప్రాంతాన్ని టూరీజంగా డెవలప్ చేస్తే అనేక విధాలుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులంతా కథానాయకులుగా నిలువాలని, సోషల్ మీడియాను వాడుకుని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అంతేకాకుండా ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశాడని ప్రజలకు అవగాహన కల్పించాలని అరాంరకె, ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడంలో కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత యువకులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకవైపు సేవలు, మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.



పుట్టను అత్యధిక మెజార్టీతో ఆదరించాలి

తాడిచెర్ల పిఏసీఎస్ చైర్మన్ చేప్యాల రామారావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదును గెలిపిస్తేనే మంథని నియోజకవర్గం అభివద్ధి చెందుతుందని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చేప్యాల రామారావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మల్లారం, డబ్బగట్టు గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేసేలా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రతి గహిణికి ఇంటి అవసరాలకు మూడు వేలు, రూ.400లకే గ్యాససిలిండర్‌తో పాటు కేసీఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. పుట్ట మధూకర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపుతో అభివృద్ధి సాధ్యం

పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



అన్ని వర్గాల ప్రజల శ్రేయసే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని రైతు ప్రభుత్వమని గెలుపు ఖాయమని పిఎస్ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా గడపగడప తిరుగుతూ రైతులను కూలీలను మహిళలను ప్రజలను ఓటు అభ్యర్థిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన అభివద్ధి సంక్షేమం పట్ల ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే గోసపడతామని అన్నారు. గత ప్రభుత్వాల వల్ల కరెంటు గోసలు పడ్డామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుకు ఉచిత విద్యుత్తు పండిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుబంధు, రైతు భీమా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకట రమణారెడ్డిని ఆదరించాలని ప్రజల్ని కోరారు.

కర్ణాటక రాష్ట్ర మంత్రి దినేష్ గుండురావుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ క్యాబినేట్ మంత్రి, దినేష్ గుండు రావు, తెలంగాణ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును ఆదివారం శ్రీడర్ బాబు స్వగ్రామం ధన్వాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితిని అడిగి తెలుకున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసేల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దినేష్ గుండు రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,కాటారం ఎంపిపి పంథకానీ సమ్మయ్య,మండల ఎస్సిసేల్ అధ్యక్షుడు మంథని రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బస్వారాజుపల్లి యువకులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కొడారి దేవేందర్, కుక్కముడి మహేష్, బానోత్ తిరుపతి, నోముల మహేష్, మిట్టపెల్లి స్వామి ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గండ్ర రమణన్న గెలుపుకు కృషి చేసి, గెలుపులో భాగస్వాములు అవుతామన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు,మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి,సర్పంచ్ చెరుకు కుమారస్వామి,



మాజీ సర్పంచ్ గండు రమేష్, నాయకులు మార్త సుధాకర్,దాసరి రాములు, భీష్మచారి, గై పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షురాలు కుక్కముడి. లావణ్య కుక్కముడి కుమార్, గట్టు రమేష్, మట్టేవాడ రమేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ నినాదాలతో దద్దరిల్లిన బెగ్లూర్



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మ్యానిఫెస్టో చైర్మన్,ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో ఆదరించేందుకు ఊరంత మమేకమై భారీగా కదిలొచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల గురించి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్ వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్, ఓబీసీ మండల అధ్యక్షులు పోలు మొండయ్య, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

- **జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ- ములుగు

అసెంబ్లి ఎన్నికలకు జిల్లాలో పనులు సజావుగా జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలసి, జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ములుగు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఫామ్-12 సమర్పించిన సిబ్బంది తమ ఓటు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం నిర్వహిస్తున్నామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సమర్దవంతంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 27, 28న రెండు రోజులు కూడా ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం కొనసాగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించిన ఓటు హక్కు కల్పిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా ఓటర్లు ఇతర ప్రాంతాలలో ఫారం 12 సమర్పించిన వారు సమర్పించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయ పరిధిలోనే ఓటు వేయనున్నరని కలెక్టర్ తెలిపారు. ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, తాహసిల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలి : రత్నాకర్ ఝూ

జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝూ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని దివ్యాంగుల సహాయార్థం అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియ సులభంగా అర్థమయ్యే విధంగా ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు, ఈవీఎం వినియోగంపై ప్రచారం కల్పించాలని అన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు జిల్లాలో నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం నమోదు చేస్తామన్నారు. సామాజిక మాధ్య మాల్లో ప్రచారం సైతం అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వీడియో, ఆడియో లకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు.ములుగు నియోజకవర్గ ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు 85002 75785లో సంప్రదించవచ్చని, ఫిర్యాదులు చేయవచ్చని పేర్కొన్నారు.



ప్రజల్లో ఆత్మవిశ్వాసం కోసమే ఫ్లాగ్ మార్చ్

డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ- కాటారం

శాంతియుత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దామంకుంట, విలాసాగర్, గంగారం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభినవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : శాంతియుత వాతావరణం లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు కాటారం ఎస్సై అభినవ్ అన్నారు. ఆదివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దామరకుంట గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రొఫెషనల్ ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్సై జాడి శ్రీధర్ అన్నారు. ఆదివారం మండలంలోని పర్లపల్లి, ఆకినపల్లి గ్రామంలో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సిఐ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగించుకోవాలి : సీఐ

చిట్యాల : ప్రజలు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ వేణు చందర్ అన్నారు ఆదివారం మండలంలోని జూకల్, చల్లగరిగా, ముచినిపర్తి, గుంటూరుపల్లి, తిరుమలపూర్ గ్రామాలలో సిఆర్పిఎఫ్ పోలీసు సిబ్బందితో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్సై జె రమేష్, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని పంగిడిపల్లి, ఆసిరెడ్డిపల్లి గ్రామాలలో ఆదివారం స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





నాగజ్యోతి గెలుపు ఖాయం : పోచంపల్లి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు ఖాయం అని ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో పలువురు ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. పోలపాక శేఖర్, మరపాకల మహేందర్, మడి కంటి రణధీర్, ఈర్ల ప్రశాంత్, కొమ్మల రాజు, చింత అజయ్, గట్ల కిరణ్, వీరికి పోచంపల్లి శ్రీనివాస్ బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను మండలంలోని గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, వైస్ ఎంపీపీ సూది రెడ్డి లక్ష్మారెడ్డి. సమన్వాయ కమిటీ సభ్యులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, లకావత్ నరసింహ నాయక్, భూక్య దేవా నాయక్, తలసిల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిన గౌడన్నలు

- **గణపురంలో ఎమ్మెల్యే కూతురు, కోడలు ఇంటింటి ప్రచారం**

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన గౌడన్నలు ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డిని కూతురు ప్రియాంక రెడ్డి, కోడలు గండ్ర వైష్ణవి రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మండల కేంద్రంలో గండ్ర వెంకట రమణారెడ్డిని ఆదరించాలని ఇంటింటా ప్రచారం చేశారు. గండ్ర వెంకట రమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యాడన్నాడు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, నాయకులు గుర్రం తిరుపతి గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, మార్క కుమార్ గౌడ్, పోతర్ల మల్లికార్జున్ అంపోజ్వాల రవీందర్ రెడ్డి, నారగాని మోహన్, కట్ల శంకరయ్య ముప్పిడి శంకర్ వైనాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మావోయిస్టు ప్రభావిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో...

పటిష్ట భద్రత : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్ట్ ప్రభావిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడంతోపాటు, ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్వేచ్ఛాయుత వాతవరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసులతో పాటు, దాదాపు 1000 మంది కేంద్ర సాయుధ బలగాలు, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర పోలీసుల సేవలను ఎన్నికల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని ప్రతి ప్రాంతాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని, మావోయిస్టులు జిల్లాలోకి ప్రవేశించకుండా గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు, ఫెర్రీ పాయిట్ల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే సరిహద్దు రాష్ట్రాలయిన మహారాష్ట్ర, చత్తీస్గడ్ పోలీసులతో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణను ఎవరూ అడ్డుకున్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించామని, జిల్లా పరిధిలో భద్రతా పరంగా పటిష్ట చర్యలు చేపట్టామని వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-ములుగు

ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యం నుండి ఎన్నిక ప్రక్రియకు భంగం కలిగించే దిశగా ములుగు జిల్లాలోకి మావోయిస్టు యాక్షన్ టీం వచ్చిందని, కనిపిస్తే సమాచారం అందించి ఆ సభ్యులను పట్టించాలని జిల్లా ఎస్పి గౌష్ ఆలం పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో మావోయిస్టు యాక్షన్ టీం వివరాలను ఫోటోలతో జిల్లా ఎస్పీ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాబోయే అసెంబ్లీ ఎన్నికలు బహిష్కరించాలని ప్రకటన విడుదల చేశారని అన్నారు. అలాంటి వాటిని ప్రజలు పట్టించుకోవద్దన్నారు. అందుకుగాను పూర్తి బందోబస్తును పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిందని తెలిపారు. మావోయిస్టు పార్టీ వ్యూహాలను అమలు చేయడానికి, కుంజం ఇడుమల్ అలియాస్ మహేందర్, కొవ్వాసి గంగ అలియాస్ మహేష్, ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్, వెట్టి దేవ అలియాస్ బాలు, పొట్టం అడుమ అలియాస్ సంజు అలియాస్ సంజీవ్, వెట్టి లక్మ అలియాస్ కల్లులతో ప్రత్యేక యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిసింద న్నారు. ఇటీవల ఈ యాక్షన్ టీమ్ తెలంగాణ సరిహద్దులను దాటి ములుగు ఏరియాలోకి ప్రవేశించిందని వివరించారు. ఈ యాక్షన్ టీం జిల్లాలోని ఎన్నికల విధుల్లో నిమగ్న మైన భద్రతా సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలను హతమార్చడంతో పాటు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తూ రానున్న ఎన్నిక లను భగ్నం చేసేందుకు కుట్ర పన్నిందని తెలిపారు.సెప్టెంబర్ 26 2023 న పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి ప్రవేశించి నేరం చేయడానికి ప్రయత్నించే క్రమంలో అడ్డుకోవడంతో ఛత్తీస్గఢ్ కు పారిపోయారని వివరించారు. మావోయిస్టులు తలపెట్టే చర్యలను ఎదుర్కోవడంలో భాగంగా తాము డ్రోన్ తో నిఘా, కార్డన్ సెర్చ్ ఆపరేషన్, టాక్టికల్ వెహికల్ చెకింగ్, ఏరియా డామినేషన్ చేస్తున్నామన్నారు. మావోయిస్టుల నుండి ప్రజలకు, రాజకీయ ప్రజాప్రతినిధులకు, భద్ర సిబ్బందికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఇందుకోసం పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి రేయింభవళ్లు తేడా లేకుండా విధులు నిర్వహిస్తు న్నట్లు వివరించారు. మావోయిస్టుల చర్యలను అరికట్టడంతో పాటు ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రజలు అన్ని విధాలుగా పోలీసులకు సహకరించాలని ఎస్పి కోరారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటిపెల్లి సంపత్‌రావు ఆయనతో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్య నారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గండ్ర సత్య నారాయణ రావు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర సాయి రెడ్డి, లింగంపల్లి పాపారావు ,మండల వైస్ ఎంపీపీ అశోక్ గ్రామ సర్పంచ్ గండ్ర ఆగమరావు, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ గుండు నారాయణ, ఉపసర్పంచ్ మల్లె వేణి రవి, మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంగయ్య వంగపల్లి భాస్కర్, ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు రవి, యాదవ సంఘం అధ్యక్షులు మారబోయిన ఐలయ్య చేగొండ సాంబయ్య పాలొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 40 మంది బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ అశోక్ రావు ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

సొంతగూటికి చేరిన ఎంపీటీసీ విజయ రెడ్డి

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని చింతగాని గ్రామ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి బీజేపీ కి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి వర్యులు ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, చింతకాని సర్పంచి బాబా, మాజీ ఎంపిటిసి కోసరి భాస్కర్, డిసిసి ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి, గద్దే సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరంలో నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం పుర స్కరించుకొని నాలుగవ రోజు ఆదివారం సాయంత్రం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో దేవస్థానం నుండి గోదావరి నది వద్దకు వెళ్లి నదీ హారతి కార్యక్రమం నిర్వహించారు. గోదావరి నదిలో ప్రధాన అర్చకులు త్రిపురారి కష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉప ప్రధానార్చకులు శ్రీరాంబట్ల ప్రశాంత్ శర్మ వేద పండితులు బైకుంఠపండా, సుబ్రమణ్య శర్మ అర్చకులు కుంభహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మహేష్ మరియు ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రామ్ రెడ్డి శ్యామ్ సుందర్ దేవుడా సూపరిండెంట్ బి.శ్రీనివాస్ రాజరాజేశ్వర సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.3,02,000 ఆదాయం

మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీకమాసం సందర్భుంగ్గా ఆదివారం సుమారు 30 వేల మంది కాలేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అభిషేకం, ప్రత్యేక పూజలు, శ్రీ సత్యానారాయణ స్వామి వ్రతములు తదితర సేవలల్లో పాల్గొన్నారు. ఆదివరాం వివిధ పూజలు, ప్రసాదాల అమ్మకం పై రూ.3,02,000 ఆదాయం దేవస్థా నానికి సమకూరినట్టు ఈవో ఎస్ మహేష్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పుట్ట మధు గెలుపు కోసం పూజలు



మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిధానంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టమధు గెలుపు కోసం దేవస్థాన పాలకమండలి డైరెక్టర్లు కలికోట దేవేందర్, కామిడి రాంరెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా సేవలో తరించే నాయకుడు పుట్ట మధును అందరూ ఆదరించాలని కోరారు.

పుట్ట మధు గెలుపుకోసం ప్రచారం

మహాదేవపూర్ : మహదేవ పూర్, మద్దులపల్లిలో, మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గడప గడపకు తిరుగుతూ మంథని నియోజకవర్గ అభ్యర్థి అభ్యర్థి పుట్ట మధు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయ డం జరిగింది. మదన్నకు మద్దతుగా గ్రామ ప్రజలు పుట్ట మదన్న అభిమా నులు, కార్యకర్తలు, నాయకులు అందరు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

ఎంపీటీసీ చల్ల రమా ఆధ్వర్యంలో ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఎంపీటీసీ -3 పరిధిలో శనివారం రాత్రి ఎంపీటీసీ చల్ల రమా ఆధ్వర్యంలో గడపగడప కి తిరుగుతూ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ని గెల్పించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ చల్ల రమా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రతి కుటుంబానికి అందించే బాధ్యత తనదన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సాలెహా బేగం, మాజీ వార్డు సభ్యులు రావుఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు

కోటగుళ్ళలో కార్తీక దీపోత్సవం....

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రాంగణంలో పదివేల మట్టి ప్రమిదలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ఏడు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా పదివేల దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వ హించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా చౌదరి రాజయ్య

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బసవరాజు పల్లి బీఆర్ఎస్ నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా చౌదరి రాజయ్య ను నియమించి నట్లు భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సర్పంచ్ చెరుకు కుమారస్వామి, మాజీ సర్పంచ్ గండు రమేష్, నాయకులు ఉడుత సాంబయ్య,మార్త సుధాకర్,దాసరి రాములు,భీష్మచారి, ఓదెలు, కష్ణగ్రై పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండల మహిళ అధ్యక్షురాలు కుక్కముడి లావణ్య కుక్కముడి కుమార్, గట్టు రమేష్, మట్టేవాడ రమేష్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్‌లో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్టంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పడం జరిగింది. మతీన్ ఖాన్, దాబాడే బాలాజీ, చేకుర్తి శంకర్, , బన్సోడ రామారవు, ఇర్షాద్ ఖాన్, కలీం, షంషీర్ ఖాన్, షాకీర్ ఖాన్, వామన్ రావు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో 6 గ్యారంటీల గురించి వివరిస్తూ, బ్యాలెట్ యునిట్ గురించి అవగాహన కల్పించారు. పాత అన్నారం, పల్గుల, కుంట్లం, రాపెల్లికోట, ఎన్కపెల్లి, సురారం, బెగ్లూర్ గ్రామాలలో ఆదివారం గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు.

కాటారం మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో ఆదివారం మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తు శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి మతీన్ ఖాన్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో దొరలు ఓడి ప్రజలు గెలవాలని అన్నారు. ప్రజలు ఈ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా నిలిచి రాబోయే ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే వ్యక్తిని ఎన్నుకుంటారని చెప్పారు. సీనియర్ నాయకులు వమన్ రావు, షాహినా ఖాన్, వరప్రసాద్,రామారావు, ఇర్షాద్,షాకీర్ ఖాన్, మంజర్, తదితరులు పాల్గొన్నారు

మతోన్మాద కార్పొరేటీకరణను వ్యతిరేకించాలి

తెలంగాణ పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కర్ణాటక సమ్మయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



మతోన్మాద కార్పొరేటికరణను వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపా డుకోవాలని తెలంగాణ పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కర్ణాటక సమ్మయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్ లో తెలంగాణ పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ కరపత్రం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దశాబ్దాలగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు సాగించిన ఉద్యమాలపై నిర్బంధాలను ప్రయోగించినా, అక్రమ కేసులు బనయించడం జరిగిందన్నారు. అన్నింటిని తట్టుకొని నీళ్ళు, నిధులు, నియామకాల కోసం విద్య, వైద్యం ప్రజలందరికీ అందించాలనే లక్ష్యంతో సబ్బండ వర్గాలు కలిసి మలిదశ తెలంగాణ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించు కున్నామన్నారు. సాధించిన తెలంగాణ ఈనగాచి నక్కల పాలైనట్లు రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ఫాసిస్టు స్వభావంతో మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెఎ విస్తరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ.కేంద్రంలో అధికారం చెలా యిస్తున్న బీజేపీ కరోనా కాలంలో ప్రజల పట్ల అమానవీయంగా వ్యవహరిం చిందన్నారు. ధరల పెరుగుదల నిరుద్యోగం ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటైజ్ చేయడం ఆదానీ, అంబానీల వంటి కార్పొరేట్ శక్తులకు అంటగట్టింది. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతి అమలు చేయాలని కోరారు. దేశంలోని ప్రజల మధ్య విద్వేషాలను పెంచే ఆర్ఎస్ఎస్, బీజేపీ వాటి అనుబంధ సంస్థలు గోరక్ష, లవ్ జిహాద్, మతమార్పిడీలు అడ్డుకునే పేరుతో ముస్లిం లపైన, దళితులు, మైనారిటీలు, మహిళలపైన దాడులు కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల మనసెరిగి ప్రజా సమస్యలను తీర్చకుంటే వారిని కూడా నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతులతో సహా దున్నేవాడికే భూమి ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించాలని ప్రజా సంఘాలుగా పేరు చెప్పుకొని అధికారపక్షం కొమ్ముకాస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు అనే ఆయుధంతో సరైన పాలకులను విజ్ఞతతో ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, ఎం సిపిఐ ఎంఎల్ రెబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, యు వై ఎస్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు లింగమల్ల సడవల్లిరావు, సల్లగురుగుల సంజీవ్, యుగంధర్ గౌడ్, నామాల శ్రీనివాస్, ఈ రెంటి శ్రీధర్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం సాయంత్రం కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్నా ఎన్నికల దృష్ట్యా మహాదేవపూర్ సిఐ కిరణ్ కాళేశ్వరం ఎస్సై .లక్ష్మణరావు ఆధ్వర్యంలో అన్నారం అన్ని వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో కాళేశ్వరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆదివాసీలకు చేసింది శూన్యం : తుడుందెబ్బ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆదివాసీ గిరిజనులకు చేసింది శూన్య మని, సంక్షేమం, అభివృద్ధి అందని ద్రాక్షగానే మిగిలిందని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవిందర్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన అటవీ హక్కుల చట్టం గానీ, ఇందిరమ్మ ఇండ్లు గాని ఆదివాసులకి అందకపోగా కేసీఆర్ ప్రభుత్వం పంటి కింద ఇసుకరాయిలాగా తయారు చేసిందన్నారు. పోడు భూములకు చట్ట బద్దత ఇవ్వకుండా, విద్యవైద్యానికి దూరం చేస్తున్నట్టు ఆరోపించారు. కేసీఆర్ మళ్లీ గద్దెనెక్కే ప్రయత్నంలో ఆదివాసీల ఓట్లను కాజేసే చేసే ప్రయత్నంలో ఉందన్నారు. గిరిజనులను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నేతలు ఓట్లు అడుగడానికి ఏ విదంగా వసున్నారో చెప్పాలని ప్రశ్నించారు. మొదటి సారి గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం జలగలంచలో బట్టలు గిరిజనుల బట్టలిప్పేసి దాడి చేసిందని, కాగజ్ నగర్‌లో పశువుల కన్నా హీనంగా బందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలో కొమురం బీమ్ పోరాటాన్ని పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఆదివాసీలకు ఏజెన్సీ చట్టాలు అమలు చేసే విదంగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రూప్ పరీక్షల పరిస్థితి అగమైందని, ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు కూడా అమలు చేయలేదన్నారు. రానున్న ప్రభుత్వాలు ఆదివాసీలకు సానుకూలంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పీకే కిరణ్, అక్కల బాపు యాదవ్, ఆదివాసీ మహిళ నాయకురాలు కుడిమెత సరస్వతి,ఆదివాసీ విద్యార్థి నాయకురాలు ఆకుల లలిత పాల్గొన్నారు.



మధు గెలుపుతోనే మనం బాగుపడుతం

మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మీ కళ్ల ముందే ఎదిగిన బీసీ బిడ్డగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ, సావిత్రీబాయిపూలే కాలనీల్లో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోతో పాటు పుట్ట మధూకర చేసిన అభివృద్ధి,సేవలను వివరిస్తూ బొట్టు పెడుతూ ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంకోసం వచ్చిన ఆమెకు పోచమ్మవాడ ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పూలమాలలు, శాలువాలతో సన్మానిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను ఆదరించి ఆశీర్వదిస్తే నాలుగేండ్లు అనేక అభివృద్ధి పనులతోపాటు సేవలు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుకు తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్‌లో మంథని మార్పుపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నాలుగేండ్లు అవకాశం ఇస్తే మీ సేవకులుగా పనిచేశామని ఆమె గుర్తు చేశారు. 2018లో పుట్ట మధూకర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అబద్దాల ప్రచారాలు నమ్మి ఆగమై మోసపోయారని అన్నారు. ఐదేండ్లు ఏమీ చేయనోళ్లకు అధికారం ఇచ్చారని అన్నారు. మన ఓట్లతో గెలిచి ఏమీ చేయనోళ్లకు మళ్లీ ఓట్లు వేయడం ఎందుకని ప్రతి ఒక్కరు ఆలోచనచేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడుజెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఆనాడు సర్పంచ్‌గా, ఈనాడు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తాముచేసిన అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయన్నారు. అనేక ఏండ్లు మంథనిలో కాంగ్రెసపార్టీ నాయకులే ఏలినా కనీసం ప్రజల అవసరాలు తీర్చాలని ఆలోచన చేయలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కాంగ్రెస పాలకుల చేతిలో గోసపడ్డ మంథని ప్రజల భవిష్యత్ కోసమే మా ఆరాటమని, మంథనికి వెలుగులు తీసుకురావాలన్నదే మా తపన అని అన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం వస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మితే ఐదేండ్ల తరహాలోనే మరో ఐదేండ్లు గోసపడుతామని ఆయన చెప్పారు. బీసీలు, మున్నూరు కాపుల ఆత్మగౌరవం నిలబడాలంటే పుట్ట మధన్నను గెలిపించుకోవాలని, మధన్న గెలుపుతోనే మన వర్గాలు బాగు పడుతాయని స్పష్టం చేశారు. పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

మంథని ప్రజల భవిష్యత్ కోసమే మా ఆరాటం : ఆర్ఎంపీ, పీఎంపీలు

నవతెలంగాణ-మహదేవపూర్



దుద్దిళ్ల శ్రీధర్ బాబు గెలిపే తమ లక్ష్యం అని ఆర్ఎంపీ, పీఎంపీలు మద్దతు తెలిపారు. ఆదివారం ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌తో పాటు, ఆర్ఎంపీలు పీఎంపీలు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం

గంటల తరబడి నిరీక్షించామని

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ధర్నా

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు సంక్షేమ భవనం లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ఎదుట పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం లేదని ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంకిడి రవి లు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు వచ్చిన ఉద్యోగులను సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోకుండా పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వకుండా రకరకాల కారణాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది ఉద్యోగులను ముప్పు తిప్పలు పెట్టి ఓటు హక్కు వినియోగించుకోకుండా చేసే ప్రయ త్నంలా కనిపిస్తుందని అన్నారు. ఎలక్షన్ డ్యూటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యో గులకు సరైన సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఒకరోజు ఓడి సౌకర్యం కల్పించాలని వారు ఎలక్షన్ కమిషన్ డిమాండ్ చేశారు. అనంతరం ఈ కొత్త విధానం వద్దు అని పాత విధానమే మేలని ఉద్యోగ ఉపాధ్యాయులు నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిడబ్ల్యూటి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎట్టి సారయ్య, టీఎస్యుటీఎఫ్ జిల్లా కోశాధికారి పోదెం సమ్మ య్య, పిఆర్టియు నాయకులు కాసర్ల రమేష్, టీఎస్ యుటిఎఫ్ నాయకులు కొమురెల్లి భూమిరెడ్డి అల్లం జగ్గారావు, తోలం కష్ణయ్య జబ్బ రవి, పూసం లక్ష్మీనారాయణ, , బీళ్ల మల్లారెడ్డి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగం దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ ఆశయాలను గుర్తు చేస్తూ ప్రజలంతా ఏకమై కలిసికట్టుగా బాబా సాహెబ్ ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం విలువలు తెలిసేలా పాలకులు అధికారులు పనిచేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుర్కి కుమార్, బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్, నల్లవెల్లి శంకర్, ఇందారపు మల్లయ్య, కోట రాజు, విజయగిరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సత్తన్నకు సేవాలాల్ సేన సమితి మద్దతు

నవతెలంగాణ గణపురం

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే గండ్ర సత్యనారాయణ రావును తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు సేవాలాల్ సేవా సమితి నాయకులు తెలిపారు. ఆదివారం శాయంపేట, గణపురం, రేగొండ మండలాలలో ప్రచారం నిర్వహించారు 317, 46, ఇలాంటి జీవోలతో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడిన అధికార ప్రభుత్వాన్ని తప్పించాలని కోరారు, ప్రభుత్వ హామీలైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 3 ఎకరాల భూమి, ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధర, దళిత బంధు, గిరిజన బంధు మైనారిటీ బందు, ఏమయ్యాయని ప్రశ్నించారు. బొగ్గుభాయి, బొంబాయి,దుబాయ్ అంటూ మాట్లాడిన కేసీఆర్ ఇప్పుడు అదే తెలంగాణ బిడ్డల చేత బర్లు గోర్లు కాయించుకునే పరిస్థితి తెచ్చాడన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా మేల్కొని కాంగ్రెస్ పార్టీని గండ్ర సత్తన్న ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ , మహిళా అధ్యక్షురాలు ధరావత్ శారద బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలు నాయక్ భూపాల్ పల్లి టౌన్ అధ్యక్షులు నంగావత్ రాజేంద్రప్రసాద్ నాయక్, రేగొండ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మాలోతు రాజు నాయక్ (ఉప సర్పంచ్) చిట్యాల మండల మహిళా అధ్యక్షురాలు లావుడియా పార్వతి బాయి, మరియు నగావత్ శారద బాయి, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ

నవతెలంగాణ - ములుగు

జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నే గెలవబోతుందని, ప్రజలు పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో తెలంగాణ ప్రజాసేన మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సీతక్క బాధ్యతలు చేపట్టబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేశారని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పేదలు ఎవరు బాగుపడలేదని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు, సాగు చేసుకోవడానికి భూములు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో దళితుల భూములను గుంజుకున్నారే తప్ప ఏ ఒక్క కాడ భూములు పంచిన దాఖ లాలు లేవని అన్నారు. దళిత బంద్ పేరుతో దళితుల ఓట్లను కేసీఆర్ దండుకోవడానికి చూస్తున్నారని అన్నారు. కెసిఆర్ ఇసుమంతా ఇచ్చి కొండంత పాట పాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజాసేన మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గంలో సీతక్కని గెలిపించాలని ఆయన కోరారు.

నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌ల కేటాయింపు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని మూడు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తినియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ఆదివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమక్షంలో ఆన్లైన్ విధానం ద్వారా కేటాయించారు. జనగామ (98) నియోజకవర్గానికి (30) సియులు,స్టేషన్‌ఘన్పూర్ (99) నియోజ కవర్గానికి (25) సీయులు, పాలకుర్తి (100) నియోజకవర్గానికి (10)సియులు (30) సియులు, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్‌లో నుండి మొత్తం 10 బ్యాలెట్ యూనిట్లు, 85 కంట్రోల్ యూనిట్లు అదనంగా కేటాయించినట్లు ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారులు సుహాసిని, ఎస్‌సి జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, కలెక్టరేట్ ఏఓ రవీందర్, ఈడిఎం దుర్గారావు, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల అప్పుడే ఓట్ల కోసం వచ్చేటోళ్లను నమ్మవద్దు

- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



నవతెలంగాణ-రఘునాథపల్లి

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిట్టలదొర అని, బీసీలకు కాంగ్రెస్‌లో న్యాయం జరగాలని ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు నమ్మవద్దని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యటించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలని నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం అధికారం కోసం అడ్డగోలు మాటలు మాట్లాడుతూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ వైస్‌ఎంపీ మార్కాపురం లక్ష్మయ్య గౌడ్, రమ్య తిప్పారపు, నూనె ముంతల యాక స్వామి గౌడ్, కుమార్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ జి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించాలి

- జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతి ఆదేశం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జనగామ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి పి.రమణ సరస్వతి ఆదేశించారు. ఆదివారం ఆమె జనగామ నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అంబేద్కర్ నగర్, ప్రిస్టన్ కళాశాల, రైల్వే స్టేషన్ దగ్గరలోని జూనియర్ కళాశాల, పెంబర్తి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను, పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపును ఏర్పాటు చేయాలని, అవసరమైన సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో కావలసిన ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బందికి కావాల్సిన వసతులు కల్పించి మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏబీవీ డిగ్రీ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు, ఇతర పోలింగ్ ఆఫీసర్లకు జరుగుతున్న శిక్షణ తరగతులను, ఫెసిలిటేషన్ సెంటర్, మాడల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిబంధనలు ప్రకారం తీసుకోవలసిన చర్యలపై ఆమె సూచనలు చేశారు. జనగామ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే తనను నేరుగా 8121278146 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జనగామ తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సంబంధిత ఎన్నికల్లో విభాగం సిబ్బంది ఉన్నారు.

జీడికల్ కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు

- డిసెంబర్1 శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం

నవతెలంగాణ-లింగాలఘనపురం

సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం రెండవ భద్రాద్రిగా వెలుగొందిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో ప్రతీ ఏటా రెండు పర్యాయాలు శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతోందని ఈనెల 26నుండి డిసెంబర్9వరకు కార్తీక మాసం బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఈఓ శేషు భారతి తెలిపారు. ఆదివారం రాత్రి 7గంటలకు స్వస్తి వాచనం,లక్ష్మీ పూజ,ఆరగింపు తీర్థ గోష్ఠితో బ్రహ్మోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. 27న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పుణ్యక్షేత్రంలోని జీడీ, పాల గుండాలలో స్నానాలు ఆచరిస్తున్నారు. 28, 29న నిత్యనిధి కార్యక్రమాలు, 30న అంకుర్పారణ,అగ్ని ప్రతిష్ఠ, మంటప్పారం,ఎదురు కోళ్ళ, తోరణపూజ, ధ్వజారోహణం,(గరుడ ముద్ద),బలిహరణం,దేవ ఆహ్వానం కార్యక్రమాలు, డిసెంబర్ 1న మధ్యాహ్నం12:30గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 2న రథోత్సవం, 3న మహా పూర్ణాహుతి, 4,7 తేదీ వరకు నిత్య నిధి కార్యక్రమాలు,8నస్వామి వారికి చక్రస్నానం, 9న అష్టోత్తర శతఘటాభిషేకం, మధ్యాహ్నం పండితులు సన్మానం ఆశీర్వచనాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిసౌకర్యాలు వసతులు కల్పించామని, సుదూర ప్రాంతాల వారికి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



పోస్టల్ బ్యాలెట్ ఇబ్బందులు

- ఏ జిల్లా ఉద్యోగులు అక్కడే పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల ఆర్వో రోహిత్ సింగ్



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ కోసం విధులు నిర్వహించేందుకు వచ్చిన ఉద్యోగస్తులకు పోస్టల్ బ్యాలెట్ ఇబ్బందులు తప్పడం లేదు. ఉద్యోగస్తులు పనిచేస్తున్న జిల్లాల్లో స్థానికంగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులకు పాలకుర్తి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించకపోవడంతో ఎన్నికల విధులు పాలకుర్తిలో నిర్వహిస్తున్నామని పోస్టల్ బ్యాలెట్ ఎక్కడ వేయాలని ఉద్యోగస్తులు ఆందోళనలో ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 294 బూతులకు 1176 మంది ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఉద్యోగస్తులను ఎన్నికల సంఘం నియమించింది. పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల నుండి వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఎన్నికల కమిషన్ కేటాయించింది. పోస్టల్ బ్యాలెట్ కోసం ఈనెల 23న చివరి తేదీ కావడంతో పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగస్తులందరూ ఆయా జిల్లాల్లోని ఆయా నియోజకవర్గ కేంద్రాల ఆర్ఓ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకొని ఐదు రోజులు గడుస్తున్నప్పటికీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్వో కార్యాలయానికి పోస్టల్ బ్యాలెట్ జాబితా రాకపోవడంతో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగస్తులు ఆందోళనకు గురవుతున్నారు.ఎన్నికల విధులు నిర్వహించే చోటనే పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించాలని ఉద్యోగస్తులు కోరుచున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్వో రోహిత్ సింగ్

పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ జిల్లాల ఎన్నికల నిర్వహణ ఉద్యోగస్తులు ఆయా జిల్లాల్లోనే ఆర్ఓ కార్యాలయాల్లో తమ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. ఆదివారం ఆర్ఓ రోహిత్ సింగ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ఉద్యోగస్తులు జనగామ జిల్లాలో ఎక్కడ విధులు నిర్వహించిన పాలకుర్తిలో పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఆయా జిల్లాల్లో దరఖాస్తులు చేసుకున్న కొద్ది మంది ఉద్యోగులకు మాత్రమే పాలకుర్తిలో పోస్టల్ బ్యాలెట్ వేసుకునేందుకు అవకాశం కల్పించారని, మిగతా ఉద్యోగస్తుల జాబితా రాలేదని తెలిపారు. పాలకుర్తి ఆర్వో కార్యాలయానికి జాబితా రాని ఉద్యోగస్తులు ఆయా జిల్లాల్లోని ఆర్వో కార్యాలయాల్లో తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును నేడు 27 సాయంత్రం ఐదు గంటల వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలెట్ కోసం ఆయా జిల్లాలోని ఆర్వో కార్యాలయాలకు సమాచారం అందించామని తెలిపారు. ఉద్యోగస్తులు ఎవరు ఆందోళన చెందవద్దని పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చరిత్ర సృష్టించబోతున్న పాలకుర్తి ప్రజలు

- కాంగ్రెస్ నాయకులు పెదగాని కళావతి సోమయ్య దంపతులు



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య కళావతి దంపతులు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డ్‌లో వార్డ్ అధ్యక్షుడు జంజిరాల మనోహర్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు 40 సంవత్సరాల రాజకీయ జీవితానికి 26 ఏళ్ల యువతి యశస్విని రెడ్డి చెక్ పెట్టబోతుందన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని వారు తెలిపారు.ప్రజాసేవే లక్ష్యంగా పాలకుర్తి ప్రజల కొరకు ఎన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న హనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మహిళ కావడంతో యువతి, యువకులు, మహిళా ఓట్లు, నిరుద్యోగుల ఓట్లు గంప గుత్తగా కాంగ్రెస్‌కు పడనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, మంత్రి ఎర్రబెల్లి గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో బి.కుమార్, రాంబాబు, రవి, సోమయ్య, అశోక్, చిన్న సోమయ్య, లొంక యాకయ్య, మోహిని రెడ్డి, నర్సయ్య మహిళలు పాల్గొన్నారు.

మండలంలో ఫ్లాగ్‌మార్చ్



నవతెలంగాణ-గంగారం

మండల కేంద్రంలోని బూర్కు వారి గుంపు మడగూడెం తదితర పరిసర ప్రాంతాలలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.రానున్నఎన్నికల దృష్ట్యా గంగారం ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ కమాండోస్ సిబ్బందితో కలిసి మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలుగల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నివేదికలను ఎప్పటికప్పుడు పంపాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు : ఝా



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ నియోజకవర్గ ఎన్నికలసాధారణ పరిశీలకుడు ఝా బచ్చన్నపేట మండలం, కొన్నే క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వే లైన్స్ టీం చెక్ పోస్టును ఆదివారం తనిఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికలలో ఏదైనా ఫిర్యాదులు ఉంటే కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గార్ల

ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాను గెలిపించేందుకు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరడం శుభపరిణామం అని ఆపార్టీ మండలాధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. స్థానిక ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ ఆధ్వర్యంలో గార్ల పట్టణానికి చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మణ్ నాయక్ కండువాలను కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఎన్ని నాటకాలు ఆడిన, మోసపూరిత హామీలు ఇచ్చిన నమ్మేస్థితిలో ప్రజలు లేరని మూడోసారి సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ 10,000 మెజార్టీతో రెండోసారిగెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోకాళ్ళ కృష్ణను గెలిపించాలి

నవతెలంగాణ-గార్ల

ప్రజా సమస్యలను అసెంబ్లీలో గళం విప్పి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే వ్యక్తి న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని న్యూడెమోక్రసీ ఎన్నికల ఇంచార్జ్‌లు జడ సత్యనారాయణ, జి సక్రు కోరారు. న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను గెలిపించాలని కోరుతూ ఆదివారం పోచారం, ముత్తితండ, నగరం, బాలాజీ తండా, శేరిపురం, డాక్యతండ, అంగోత్ తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎల్లప్పుడూ ప్రజలను మోసం చేసే పార్టీలని నిరంతరం గిరిజనులు, ఆదివాసీలు, కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించే న్యూడెమోక్రసీ పార్టీకి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో సి హెచ్. గణేష్, వీరభద్రం, కొండల్‌రావు, వెంకన్న, శంకర్, భీముడు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
11
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఆసరా నిధుల దుర్వినియోగంపై కార్యదర్శి సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన వితంతు, మహిళా ఆసరా ఫించన్ నిధుల దుర్వినియోగంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి వంటేరు రాకేష్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆసరా ఫించన్ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి వంటేరు రాకేష్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. పత్తిపాక గ్రామానికి చెందిన చాగంటి యాకలక్ష్మీ తన భర్త చనిపోగా వితంతు ఫించన్ కోసం ఈ ఏడాది జనవరి మాసంలో దరఖాస్తు చేసుకుంది. ఇట్టి విషయంలో పలుమార్లు లబ్దిదారు గ్రామ కార్యదర్శిని సంప్రదించగా మంజూరు రాలేదంటూ చెబుతూ దాటవేయడంతో ఫించన్ మంజూరుపై అక్టోబర్ మాసంలో మండల పరిషత్‌లో కార్యాలయంలో సంప్రదించగా ఫిబ్రవరి మాసం నుంచి యాకలక్ష్మీకి వితంతు ఫించన్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి నిధులను పంచాయతీ కార్యదర్శి వేలిముద్రల ద్వారా డ్రా చేస్తున్నట్లు కార్యాలయంనుంచి నివేదిక ఇచ్చినను కార్యదర్శి ఫించన్ రాలేదనే మళ్లీ బుకాయిస్తుండగా లబ్దిదారులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదుపై ఈనెల 7న గ్రామంలో విచారణ చేపట్టిన డీఆర్డీవో కార్యాలయ అధికారులు నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించారు. అధికారుల విచారణ నివేదిక ఆధారంగా పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆసరా ఫించన్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించిన కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి వంటేరు రాకేష్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించినట్లు మండల పరిషత్ అధికారులు చెప్పారు.

ఎమ్మెల్యే పెద్దిని అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అక్కలచెడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి పై మహిళలు, గ్రామస్తులు అడ్డుకొని ఆగ్రహంతో ఎమ్మెల్యే గో బ్యాక్ మా ఊరికి రావద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఇప్పటివరకు చెప్పిన హామీలు నెరవేర్చలేదని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్ది డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇరువర్గాలు తోపులాడుకోవడంతో పోలీసులు, కేంద్ర బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చెదరగొట్టారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే
చట్టరీత్యా చర్యలు: సీఐ అనుముల శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎవరు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సి ఐ అనుముల శ్రీనివాస్ హెచ్చరించారు.మండలం లోని చింత నెక్కొండ, ఏనుగల్లు, పర్వతగిరి గ్రామాల్లో ఆదివారం కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత దేశ పరిపాలన వ్యవస్థకు మూలం భారత రాజ్యాంగం

నవతెలంగాణ-చెన్నారావుపేట

హిందువులకు భగవద్గీత, ముస్లింలకు కురాన్, క్రైస్తవులకు బైబిల్, భారతదేశానికే భారత రాజ్యాంగమే గ్రంథమని అని కల్లెపు ప్రణీత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కోనపురం గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 26 నవంబర్ 1949లో భారత రాజ్యాంగం రాజ్యాంగ సభలో ఆమోదించి 26 జనవరి 1950 నుండి కూడా రాజ్యాంగ ద్వారా పరిపాలన వ్యవస్థ కొనసాగుతూ ఉంది.భారత రాజ్యాంగాన్ని భారత ప్రజలకు ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాలలో సమత్వం లభించేలా మరియు ప్రాథమిక హక్కులను సామాన్య ప్రజలకు అందించేలా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు రాజ్యాంగాన్ని రచించారు.26 నవంబర్ ని "నేషనల్ లా డే" గా అంటారన్నారు.భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరునికి స్వతంత్ర భారతదేశంలో జీవించడానికి సమాన హక్కులను కల్పించింది కావున త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించి మంచి నాయకున్ని ఎన్నుకొని సమసమాజ నిర్మాణం చేయాలని కోరారు.

ఘనంగా జ్వాలరోహనం.. కాశీవిశ్వేశ్వర స్వామికి విశేష పూజలు

నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధి గాంచిన కాకతీయ కాలం నాటి పురాతనమైన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (ఆకారపు గుడి) లో స్వామివారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు ప్రతి ఏడు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే జ్వాలారోహణాన్ని భక్తుల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. వరంగల్ రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు లంకశివకుమార్ శర్మ ఆధ్వర్యంలో కాశీ విశ్వనాధునికి అన్నపూర్ణ దేవికి అర్చనలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి కొనసాగిన పూజలు సాయంత్రం వరకు కొనసాగాయి. ఆదివారం రాత్రి భక్తులు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే జ్వాలారోహణాన్ని ఘనంగా నిర్వహించారు. జ్వాలా రోహనం కింద నుండి ప్రజలు వెళ్లి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. జ్వాలా రోహనాన్ని తిలకించేందుకు వచ్చిన ప్రజలకు ఆలయ ట్రస్టీ ఆకారపు హరీష్, స్వాతి దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు ధ్వజారోహణ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అలంఖానిపేట, తోపనపల్లి, వెంకటాపురం గ్రామాల్లో ఆదివారం నెక్కొండ పోలీసులు, బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్లకు చైతన్యపరిచేలా ఆయా గ్రామాల్లో తిరుగుతూ ధైర్యంగా ఓటేయాలంటూ నెక్కొండ సీఐ హతిరామ్, ఎస్సై షేక్ జానీపాషా ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ బలగాలు, నెక్కొండ పోలీసు సిబ్బంది ఫుట్‌మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలకు ధైర్యం కల్పించేందుకు ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాలను గ్రామాల్లో చేపడుతున్నట్లు సీఐ చెప్పారు.

16వ డివిజన్ లో అధిక మెజార్టీ ఖాయం: బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా





నవతెలంగాణ-గీసుకొండ

వరంగల్ మహా నగర పరిధిలోని16 వ డివిజన్ లో బిఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, ఆడపడుచులు, పార్టీ శ్రేణులు డప్పు చప్పుళ్లతో, మంగళ హారతులతో కుంకుమ తిలకాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ధర్మారం లో సుంకరి శివకు తోడుగా గోదాసి చిన్న పార్టీ లోకి రావడం సంతోషం గా ఉందని, వారు పార్టీకి జోడెద్దల వలె ఉంటూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లోనే గ్యాస్ సిలెండర్ రూ.400 కు అందిస్తామని, సౌభాగ్య లక్ష్మీ ద్వారా మహిళలకు రూ.మూడు వేలు అందిస్తామని, రైతు బంధు రూ.16వేలు చేస్తామని,ల్యాండ్ పూలింగ్ పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదు, రైతుబంధు రాదని, ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే కొత్త రేషన్‌కార్డులు అందిస్తామని, అత్త కోడళ్లకు చెరో రూ.3 వేలు అందిస్తామన్నారు. అన్నారు. ఈకార్య క్రమంలో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, గోలి రాజయ్య గోదాసి చిన్న, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు విజయ్, రంజి, ప్రవీణ్, నవీన్, హరి,ప్రసాద్, అజయ్, చరణ్, దేవేందర్, మదన్, సంపత్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రాస్ ఓటింగ్ కు గుబులు.. ఆందోళన చెందుతున్న తూర్పు నేతలు..

పార్టీలోనే ఉంటూ ఎదుటివారికి ప్రచారం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు శాసనసభ ఎన్నికలలో ప్రధాన పార్టీలకు క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుంది. తమ వెంటే రాత్రింబ వళ్లు తిరుగుతున్న కొంతమంది అంతర్గత సమావే శంలో మాత్రం ఎదుటి పార్టీకే ఓటు వేయాలంటూ మాట్లాడుకుంటున్నట్లు ఉదంతాలు వెలుగులో చూడడం తో ముఖ్య నేతలు తలలు పట్టుకుంటు న్నారు. ప్రధాన పార్టీలు శాసనసభ ఎన్నికలను ప్రతి ష్టాత్మకంగా తీసుకోవడం వల్ల ఒక పార్టీ నుండి మరొక పార్టీ లోకి భారీగా చేరికల నిర్ణయం తీసుకో వడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తింది అనే అభిప్రాయం అభ్య ర్థుల్లో వ్యక్తం అవుతుంది. ఓ ప్రధాన పార్టీ అభ్యర్థికి అనుచరులుగా ఉన్న కొంతమంది ఇటీవలనే ఆయన పార్టీలో చేరారు.అయినప్పటికీ సదరు అభ్యర్థి తో అనుబంధం ఉన్న వారంతా అమే గెలుపునకే కృషి చేస్తున్నట్లు సుమారు కొన్ని రోజుల క్రితం గుర్తించినట్లు తెలిసింది. ఈవిషయం తెలుసుకొన్న ముఖ్య నేత వర్గాలు అవాక్కయ్యా రు. ఒత్తిళ్లతో పార్టీ మారాల్సి వచ్చి ందని ఓటు మాత్రం ప్రధాన పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్య ర్థికే వేయాలని ఆయన అంతర్గత సంభాషణలో చెబుతున్నట్లు గుర్తించారు. ఈవ్యవహారం ఆపార్టీకి తలనొప్పిగా మారింది. ఇలాంటి ఉదాంతాలు కోకొల్లలుగా ఉన్నాయని చివరికి తమ వెంట ఎప్ప టినుంచో ఉండే వారిని అనుమానించాల్సి వస్తుం దని పలువురు నాయకులు అనుకుంటున్నారు. అధిష్టానాన్ని మెప్పించి కొందరు నేతలు రాత్రికి రాత్రే ప్రత్యర్థి వర్గాల వారికి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు. భారీగా డబ్బు ముట్టజెప్పడం తో వాళ్లు చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కొందరు వ్యూహం ప్రకారమే అభ్యర్థి పార్టీలో చేరి వారి లోపకాయి కారిగా సొంత పార్టీ కోసం పనిచేస్తున్నారు.వాళ్ల వల్ల నష్టం జరుగుతుందని తెలిసిన ఏమి చేయ లేని నిస్సాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. పోలింగ్ సమయం దగ్గర



పడుతున్నా కొద్ది కోవర్టులు క్రాస్ ఓటింగ్ భయం పెరుగుతుందనే ఆందోళన పలువురు నేతల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎవరికి వారే సామాజిక సంఘాల నాయకుల, మహిళల డిమాండ్లను అంగీకరించి ఆయా పార్టీలకే ఓటు వేసేలా ఒప్పం దం చేసుకొని వెళుతూ, తమతో మాత్రమే కాదని వాళ్ళు, వేరొక పార్టీలతో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత తెలుసుకున్న పార్టీల ప్రతిని ధులు అయోమయం అవుతున్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగు లతో ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశ ప్రజలమైన మేము దేశంలో సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం నెలకొల్పు కునేందుకు, పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజ కీయ న్యాయాన్ని భావప్రకటన, స్వేచ్ఛ, సమా నత్వం, జాతి ఐక్యతకు, వ్యక్తి గౌరవానికి, సౌభ్రాత త్వాన్ని పెంపొందించేందుకు మనకు మనంగా రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అంగీకరించుకుని అది శాసనం చేసుకున్నామని, ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ఠ పూర్వంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్ర మంలో అర్డీవో వాసు చంద్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

పరకాలలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా గెలుపు ఖాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ



పరకాలలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని వసంతాపూర్ లో పార్టీ శ్రేణులతో కలిసి దామోదర్ ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ధర్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పరకాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంత్తు అవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో వసంతపూర్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ యాదగిరి, మాటేటి సురేష్, నాయకులు ఊరుగొండ అశోక్, కడిదల చంద్రమౌళి, రవి, గోపి, జగదీశ్వర్, నవీన్, వెంకటేష్, యువరాజ్, సురేష్, వంశీ, అనిల్ పాల్గొన్నారు.

కామ్రేడ్ కొత్తపల్లి సావిత్రికి ఓటు వేసి గెలిపించండి

నవతెలంగాణ-పర్వతగిరి



బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసీపీఐ (యు) అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సావిత్రి కొత్త పల్లి కెమెరాగుర్తు కు ఓటు వేసి ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మంద రవి గారు పిలుపు నిచ్చారు. మండలం లోనిరోల్లకల్, వడ్లకొండ, నారాయణపురం పర్వతగిరి హెడ్ క్వార్టర్ లో ఆదివారం డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామ్రేడ్ మంద రవి మాట్లాడుతూ విద్యార్థి మహిళా నాయకురాలు సావిత్రీ కొత్తపల్లిని వర్ధన్నపేట ప్రజలు కెమెరా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంసిపిఐ(యు) పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కనకం సంధ్య, ఇస్మాయిల్, జూలూరి హిందూ, లలిత, ఇందు, సరిత,హేమ, లక్ష్మి, వీరలక్ష్మి సదానందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
హనుమకొండ
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com



మండలంలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-దామెర

మండలంలో ఆదివారం వెంకటాపూర్, సింగరాజుపల్లి, లేదేళ్ల, దమ్మన్నపేట, ఒబులాపూర్,తక్కలపాడు,ముస్తాలపల్లి, దామెర గ్రామాలలో పోలీసు భద్రత దళాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని ప్రజలు సంయమనం పాటించి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, భద్రత దళాలు పాల్గొన్నారు.

విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిన సీఎం కేసీఆర్

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులను, నిరుద్యోగులకు సీఎం కెసిఆర్ ఉచిత హామీలు ఇచ్చి మోసం చేశారని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేత, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ఆరోపించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ గత పది సంవత్సరాల పాలనలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. మళ్ళీ సార్వత్రిక ఎన్నికల్లో అబద్ధపు హామీలతో మాయమాటలు చెబుతూ ముందుకు వస్తున్నారని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు కేసీఆర్ మాయ మాటలు నమ్మవద్దన్నారు. 2014లో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు నిరుద్యోగులకు చేసింది ఏం లేదన్నారు. ఇంటికో ఉద్యోగం,కేజీ టు పీజీ ఉచిత విద్య,నిరుద్యోగభృతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, రైతులకు రుణమాఫీ అన్నారని, ఇప్పటి వరకు ఎక్కడ కూడా ఇవి అమలు కాలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్,ఫీజురీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఈ రాష్ట్రంలో విద్యారంగం విచ్చలవిడిగా నాశనం అయిందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్ఎంహెచ్ హాస్టల్స్ విద్యార్థులకు, గురుకులాల



కు సొంత భవనాలు లేవన్నారు.విద్యార్థులు అద్దెభవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యోగులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న కూడా ఏమాత్రం కెసిఆర్, కేటీఆర్ స్పందించలేదన్నారు. టీఎస్పీఎస్సీ పేపరు లీకేజ్ చేసి గ్రూపుల పరీక్షలు రద్దుచేసి విద్యార్థుల ప్రాణాలు తీశారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా కెసిఆర్ కుటుంబం మార్చిందన్నారు. ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, మంద కార్తీక్, మంద వికాస్, మంద రమేష్, మంద నవీన్, శశాంక్, సందీప్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

66వ డివిజన్ ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీలలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులకు, కార్పొరేటర్‌కి ఇంద్రకాలని ప్రజల విజ్ఞప్తి చేశారు. ఎంతో కాలంగా తమ డివిజన్లో దోమల మందు పిచికారి చేయకుండా ఇబ్బందులు పెడుతున్న కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికైన కార్పొరేషన్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని దోమల నివారణ చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం

సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ- శాయంపేట

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధి గుడిసె ప్రాంతంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోరుతూ ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లు వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, డిటి రెడ్డి, బాసాని లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు జి.ఎస్.ఆర్ గెలుపు కోరుతూ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మా నాన్నకు మీ చేయూత మరువలేనిది

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూతురు దీపిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా నాన్న కేఆర్.నాగరాజుకు అందిస్తున్న చేయూత మరువలేనిదని ఆమె కూతురు దీప్తిక అన్నారు. మండలంలోని బైరాన్‌పల్లి నుంచి వివిద పార్టీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కల్లెబోయిన కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనబోయిన రామక్రిష్ణ,గ్రామఉపసర్పంచ్ కల్లెబోయిన సురేందర్, మౌటం సుధాకర్ అధ్వర్యంలో కేఆర్.దీప్తిక సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ బైరాన్ పల్లి గ్రామ అధ్యక్షులు కల్లెబోయిన కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, సంగనబోయిన రామకృష్ణ, గ్రామ ఉప సర్పంచి కల్లెబోయిన సురేందర్, మౌటం సుధాకర్ అధ్వర్యంలో వర్ధన్నపేట



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్.నాగరాజ్ కూతురు కేఆర్.దీప్తిక సమక్షంలో మాజీ ఉపసర్పంచ్ జట్టి కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ కల్లెబోయిన రాజయ్య, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నాగారం మాజీ ఉపాధ్యక్షులు కల్లెబోయిన సాంబయ్య, వార్డు సభ్యులు కల్లెబోయిన సాంబయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు, జట్టి చంద్ర శేఖర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘ నాగారం, మాజీ డైరక్టర్ కల్లెబోయిన, రాములు, ముల్కలపెల్లి యాదగిరి, కుందురు నాగరాజ్ రెడ్డి చల్లా కుమారస్వామి, ఆవుల రాజు కల్లెబోయిన మొగిలి, కల్లెబోయిన రాము, జట్టి కుమాస్వామి, జట్టి రంజిత్, బండి సాయి, కామిరెడ్డి వంశిరెడ్డి, గరిగె రాజు, శంకపల్లి కృష్ణచారి, బండి సతీష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రుద్రపు అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ నితిన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు, జట్టి సూరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జట్టి శంకర్, సంగనబోయిన వినోద్, రేమిడి నితిన్ రెడ్డి, పిడుగు దేవేందర్, జట్టి నర్సింహస్వామి కుక్కల రవికుమార్, కల్లెబోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వినయ్ భాస్కర్ గెలుపు కోసం టీజీఏ ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హను మకొండ చౌరస్తాలో బ్రదర్ రెండు రోజుల నుండి తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు ఇస్తూ, వరం గల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కిషన్, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఆకుకూరల స్టాల్ ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డు ఎదురుగా గల లక్ష్మీనారాయణ కిరణం ముందర గోఆధారిత (సేంద్రియ) పద్ధతిలో పండించిన ఆకుకూరల స్టాల్‌ను తొర్రూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి రాకేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొర్రూరు పట్టణానికి చెందిన ఎ. నీలిమ పత్తేపురం శివారులో గల తన పాలి హౌసులో గత మూడు సంవత్సరాలుగా సుభాష్ పాలేకర్ (సేంద్రియ) పద్ధతిలో ఆకుకూరలు పండిస్తు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేంద్రీయ రైతు అవార్డులతో పాటు ఇటీవల సుప్రీంకోర్టు జడ్జ్ గౌరవ హిమ కోహిలిచే కూడా జాతీయస్థాయి అవార్డు అందుకున్నారని ఆయన తెలిపారు. తొర్రూరు పట్టణంలో గల ప్రజలకు తమ ఆకుకూరలు అందుబాటులో ఉండేందుకు ఈ స్టాల్ ఏర్పాటు చేశారు. గోశాల వైస్ చైర్మన్ మాట్లాడుతూ మా గోశాల ద్వారా ఆవు మూత్రము పేడా రైతులకు సప్లై చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. రైతు యం నీలిమ మాట్లాడుతూ ఈ స్టాల్ ఏర్పాటు చేయడంతో మరింత బాధ్యత పెరిగిందని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ కుంబం వెంకటరెడ్డి, గోశాల వైస్ చైర్మన్ కేవ్స్ సింగ్, తోట పూర్ణచందర్, చిదిరాల వెంకన్న, నరసింహారెడ్డి, అల్లం చిన్నకోటయ్య, ఎ.యాకయ్య, సిహెచ్ మల్లేష్, జి వెంకన్న, ఎం సైదులు, ఎస్ కే జానీ బేగం, చెరుకు సంజీవ, బోన్ సింగ్ రాథూర్, జ్యోతి, జి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





రాజ్యాంగాన్ని రక్షించుకుందాం : డీబీఎఫ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేరనుండి రక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. గ్రేటర్ 65వడివిజన్ పరిధి దేవన్నపేటడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ఈదేశానికి అందించి,రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, అవకాశాలు బిక్షగా కాకుండ హక్కుగా అమలు చేసుకోవాలన్నారు. రాజ్యాంగ ఫలాలు కింది స్థాయి కులాలకు అందేలా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. మహనీయులు కలలు కన్న స్వరాజ్యం కొరకు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు ముందుకు రావాలని కోరారు. మనువాదుల చేర నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్, హసన్‌పర్తి మండల పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, బీఆర్ఎస్ నాయకులు చుంచు రవిందర్, కాంగ్రెస్ నాయకులు సందేల రవిందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పోలేపల్లి రాజు, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, చుంచు సుందర్, మేకల సూదన్, పోలేపల్లి రవి, సత్యం, కిష్టయ్య, సారంగం, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

నిలువ ధాన్యపు పురుగుల నివారణ అవగాహన ప్రదర్శన

నవతెలంగాణ-నడికూడ

గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా (ఆర్ ఎడబ్ల్యూఇ) ఎస్ఆర్ యూనివర్సిటీ అగ్రికల్చరల్ విద్యార్థులు వి.తిరుపతి, బి.ఆదిత్య, సిహెచ్.విష్ణు, సిహెచ్.సూర్య, ఎస్.సాయిరాం, ఎం.శశాంక్,ఎస్ఆర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు సిహెచ్ సుజిత్ కుమార్, లాల్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో వృక్ష సంబంధిత పదార్థాలు అయినటువంటి పసుపు, కారం, మిరియాల పొడి, లవంగాల పొడి, ఇతర నూనె పదార్థాలను వాడి నిల్వ విత్తన శుద్ధిని చేసి చూపించారు. ఇందులో భాగంగా చాలామంది కంటాత్మకూర్ గ్రామ రైతులు పెరబోయిన రవి, రామచంద్రారెడ్డి, సాంబయ్య, తడక రాజు, రాజిరెడ్డి, ఏఈఓ జ్యోతి, విలేజ్ కోఆర్డినేటర్ వెంకట్రాంరెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు.

